VISION BHARATH REPORTER
విభారే
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారే" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా
అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE:
9494498787,9440232308.

# విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 30-05-2023 సంపుటి : 04 సంచిక : 238 పేజీలు : 8 వెల : రూ 3-00

# టీడీపీని ఊరిస్తున్న కర్నాటక ఫలితం

**మహానాడు మేనిఫెస్టోపై కన్నడ ప్రభావం**
**జగన్ సంక్షేమ పథకాలతో ఉక్కిరిబిక్కిరి**
**ఉచితాలకు పెద్దపీట వేసిన తెలుగుదేశం**



విజయవాడ,మే29: తెలుగుదేశం పార్టీ కూడా తాయిలాలనే నమ్ముకుంది. జగన్ బటన్ నొక్కుడు విధానాలతో పార్టీలో భయం పట్టుకున్న ట్లుగా కనిపిస్తోంది. అందుకే ప్రజలను మచ్చిక చేసుకోవాలంటే . అంతకు మించి అన్న రీతిలో తాయిలలకు సిద్దం పడింది. ఎన్టీర్‌ను ఆకాశానాకి ఎత్తడం,, పెద్ద ఎత్తున సంక్షే పథకాలు ప్రకటించడం ద్వారా మాత్రమే జగన్‌ను ఢీకొన వచ్చున్న నిర్ణయానికి చంద్రబాబు వచ్చాడు. ఈ క్రమంలో ఎన్టీఆర్ శతజయంతి వేళ జరిగిన మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఎన్నికల శంఖారావం పూరించింది. గత ప్రభుత్వానికి ఇప్పుడు ప్రభుత్వానికి పోలిక చూడండి... మీకు మంచి జరిగి తేనే ఓటు వేయండి అంటూ ప్రతి సభలో జగన్ చెబుతు న్నారు. అదే ప్రచారాన్ని టీడీపీ అంది పుచ్చు కుంది. ప్రస్తుతం జగన్ ప్రభుత్వం ఇస్తున్న పథకాలతో వస్తున్న డబ్బులు ఎంత తాము అధికారంలోకి వస్తే ఎంత వస్తుందనే బేరీజు వేస్తూ ప్రచారం మొదలు పెట్టారు. లెక్కలతో వివరిస్తూ ఈ ఆరు పథకాలతోనే తాము అధికారంలోకి వస్తే ఏడాదికి ఒక్కో ఇంటికి లక్షరూపాయలకు పైగా వస్తుందని ప్రచారం చేస్తున్నారు. తెలుగుదేశం మేనిఫెస్టోపై కర్ణాటక ఎన్నికల ప్రభావం పడిందని స్పష్టంగా తెలుస్తోంది. ఇలాంటి హామీలతోనే కర్ణాటక ప్రజలను ఆకట్టుకుంది కాంగ్రెస్. ముఖ్యంగా మహిళలకు ఉచిత ప్రయాణం, నిరుద్యో భృతి, ఉచిత విద్యుత్ లాంటి హామీలి కాంగ్రెస్‌ను అధికారాన్ని కట్టబెట్టాయి. అదే ఫార్ములాను ఇప్పుడు టీడీపీ అమలు చేస్తోంది. తొలి విడత మేనిఫెస్టో విడుదల చేసిన ఆ పార్టీ ప్రజల్లో విస్తృత చర్చకు దారి తీసింది. టీడీపీ అధికార ంలోకి వస్తే ఉన్న పథకాలు పీకేస్తారని వైఎస్ఆర్‌సీపీ చేస్తున్న ప్రచారానికి ఈ మేనిఫెస్టోతో కౌంటర్ ఇచ్చింది. తాము అధికారంలోకి వస్తే ఉన్న పథకాల కంటే మరింత మెరగైనవి ఇస్తామంటూ ప్రచారం మొదలు పెట్టింది. ప్రస్తుతం సంక్షేమం పేరుతో జగన్ ఇస్తున్న పథకాలను కొనసాగిస్తామని చెప్పకనే చెప్పింది. ప్రజల్లో కొత్త అనుమానలు రాకుండా అలాంటి పథకాలనే మేనిఫెస్టోలో పెట్టింది. ప్రస్తుతం అమ్మ ఒడి పథకం ద్వారా సంవత్సరానికి 15 వేలు ఇస్తున్నారు. స్కూల్ నిర్వహణకు కొంత కట్ చేసుకుంటున్నారు. ఇంట్లో ఒక బిడ్డకు మాత్రమే ఇది వర్తిస్తుంది. టీడీపీ అమ్మఒడి పథకానికి పేరు మార్చి తల్లికి వందనం పేరు పెడతామని పేర్కొంది. అదే 15 వేలు ఇస్తామని చెప్పింది. అయితే ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి ఇస్తామని హామీ ఇచ్చింది. 45 ఏళ్లు దాటిన మహిళలకు చేయూత కింద ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం ఏడాదికి 18 వేలు అందిస్తోంది. దాన్ని కాస్త మార్చిన టీడీపీ 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఇస్తామని ప్రకటన చేసింది. ప్రస్తుతం రైతులకు పెట్టుబడి సాయం కింద సంవత్సరానికి 12వేలు వరకు వస్తుంది. ఇందులో కేంద్రం వాటా కూడా ఉంటుంది. ఇప్పుడు తెలుగుదేశం రిలీజ్ చేసిన మేనిఫెస్టోలో దాన్ని 20వేలకు పెంచారు. తాము విజయం సాధిస్తే రైతుకు సంవత్సరానికి 20 వేలు ఇస్తామని ప్రకటించారు. ప్రస్తుతం జగన్ సర్కారు ఇవ్వని మహిళలకు ఉచిత ప్రయాణం, మూడు సిలిండర్లు ఫ్రీ, నిరుద్యో భృతి, ఇంటింటికీ కుళాయి, బీసీ చట్టం, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి ఉన్న నిబంధనల్లో మార్పులు వంటి వాటిని టీడీపీ అదనంగా చేర్చించింది. టీడీపీ విడుదల చేసిన మేనిఫెస్టోపై సెటైర్లు కూడా బాగా పడుతున్నాయి. అధికారం



లో ఉన్నప్పుడు ఏం చేశారంటూ వైసీపీ లీడర్లు ప్రశ్నిస్తున్నారు. మేనిఫెస్టో అంటేనే చంద్రబాబుకు చిత్తుకాగితం సమానమని అందుకే లేనిపోని హామీలు ఇస్తున్నారని విమర్శలు చేస్తున్నారు. సోషల్ మీడియాలో కూడా వైఎస్ఆర్‌సీపీ అనుకూలంగా ఉన్న వారు కూడా అదే స్థాయిలో విమర్శలు చేస్తున్నారు. గతంలో కూడా చాలా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు వాటన్నింటినీ ఇవ్వకుండా మోసం చేసిన సంగతిని గుర్తు చేస్తున్నారు. ఉచిత పథకాలతో రాష్ట్రాన్ని శ్రీలంకలా తయారు చేస్తున్నారని ఇన్నాళ్లూ టీడీపీ లీడర్లు, అనుకూల మీడియా విపరీతంగా విమర్శలు చేసింది.

# ఇస్రో రాకెట్ ప్రయోగం విజయవంతం

**నావిక్ ఉపగ్రహం ఎన్‌వీఎస్-01 ప్రయోగం**



శ్రీహరికోట,మే29): సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ షార్ నుంచి మరో రాకెట్ ప్రయోగం జరిగింది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చేపట్టిన జీఎస్ఎల్‌వీ-ఎఫ్12 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. శ్రీహరికోట సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ షార్ నుంచి ప్రయోగించిన ఈ వాహకనౌక.. 27.30 గంటల సుదీర్ఘ కౌంట్ డౌన్ తర్వాత ఉదయం 10.42 గంటలకు నింగిలోకి దూసుకెళ్లి ఎన్‌వీఎస్-01 ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. రాకెట్ బయలుదేరిన తర్వాత 18 నిమిషాలకు ఉపగ్రహాన్ని 251 కి.మీ. ఎత్తులో జియోసింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లో ప్రవేశట్టింది. భారతదేశా నికి చెందిన రెండో తరం నావిక్ ఉపగ్రహాల్లో ఎన్‌వీఎస్-01 మొదటిది. 2,232 కిలోల బరువున్న దీని జీవితకాలం 12 ఏళ్లు. ఈ ఉపగ్రహం భారత్ ప్రధాన భూభాగం చుట్టూ సుమారు 1500 కి.మీ పరిధిలో రియల్ టైమ్ పొజిషనింగ్ సేవలను అందిస్తుంది. జీఎస్ఎల్వీ వాహనాల్లో ఇది 15వ ప్రయోగం. సోమవారం ఉదయం 10 గంటల 42 నిమిషాలకు జీఎస్ఎల్‌వీ-ఎఫ్12 వాహకనౌక ఎన్‌వీఎస్-01 ఉపగ్రహాన్ని నింగిలోకి తీసుకెళ్లింది. ఉపగ్రహాన్ని శాస్త్రవేత్తలు విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టారు. అనంతరం ప్రయోగం విజయవంతమైనట్లు ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ప్రకటించారు. ప్రయోగానికి ముందుగా నిర్వహించే కౌంట్‌డౌన్ ప్రక్రియ ఆదివారం ఉదయం 7 గంటల 12 నిమిషాలకు ప్రారంభమైంది. ఇది నిరంతరాయంగా 27.30 గంటలపాటు కొనసాగిన తర్వాత షార్‌లోని రెండో ప్రయోగ వేదిక నుంచి రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. జీఎస్ఎల్‌వీ-ఎఫ్12 పొడవు 51.7 మీటర్లు. బరువు 420 టన్నులు. భారతదేశానికి చెందిన రెండోతరం నావిక్ ఉపగ్రహాల్లో ఎన్‌వీఎస్-01 మొదటిది. 2,232 కిలోల బరువున్న దీని జీవితకాలం 12 ఏళ్లు. ఈ ఉపగ్రహం భారత్ ప్రధాన భూభాగం చుట్టూ సుమారు 1500 కి.మీ పరిధిలో రియల్ టైమ్ పొజిషనింగ్ సేవలను అందిస్తుంది. భారతదేశానికి చెందిన రెండో తరం నావిక్ ఉపగ్రహాల్లో ఎన్‌వీఎస్-01 మొదటిది. ఈ ఉపగ్రహంలో రుబిడియం అణుగడియారం ఉంది. ఈ టెక్నాలజీని భారత్ సొంతంగా అభివృద్ధి చేసింది. అహ్మదాబాద్‌లోని స్పేస్ అప్లికేషన్ సెంటర్‌లో నిర్మించారు. ప్రస్తుతం వినియోగంలో ఉన్న పలు ఉపగ్రహాలు అటామిక్ క్లాక్ పనిచేయడం మానేయగానే డేటా పంపడం ఆపేస్తాయి. కచ్చితమైన ట్రాకింగ్‌ను కూడా అందించలేవు. 2018లో కూడా ఇలా పనిచేయని ఉపగ్రహాన్ని మరో శాటిలైట్ పంపి భర్తీ చేశారు. ప్రస్తుతం నాలుగు ఐఆర్ఎన్ఎస్ ఉపగ్రహాలు మాత్రమే లొకేషన్ సర్వీసులను అందిస్తున్నాయి. రెండోతరం నావిక్ ఉపగ్రహాలు ఎల్1 సిగ్నల్స్‌ను పంపగలవు. దీంతో ఉపగ్రహ ఆధారిత నేవిగేషన్ వ్యవస్థలు మరింత మెరుగ్గా పనిచేసేందుకు ఉపయోగపడు తాయి. దేశీయంగా అభివృద్ధి చేసిన ప్రాంతీయ నేవిగేషన్ వ్యవస్థలను తక్కువ విద్యుత్తు, సిగ్నల్ ఫ్రీక్వెన్సీ ఉన్న చిప్స్ అమర్చే పరికరాల్లో, పర్సనల్ ట్రాకర్లలో మరింత మెరుగ్గా వినియోగించుకొనే అవకాశం లభించనుంది.

# ఈశాన్య భారత్ నుంచి వందే భారత్ ప్రారంభం

**జెండా ఊపి ప్రారంభించిన మోడీ**




న్యూఢిల్లీ,మే29: ఈశాన్య ప్రాంతంలో మొట్టమొదటిసారిగా గువాహటి-న్యూ జల్‌పైగురి మార్గంలో ప్రధాని మోడీ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జెండా ఊపి ప్రారంభించారు. మొదటి ఈశాన్య వందే భారత్ రైలును ప్రారంభించడం వల్ల పర్యాటక రంగానికి ఊతమిస్తుందని, ఈశాన్య ప్రాంతాలలో కనెక్టివిటీని పెంచుతుందని భావిస్తున్నామని ప్రధాని మోడీ ఈ సందర్భంగా అన్నారు. 2016లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాకముందు అభివృద్ధి శూన్యంగా ఉండేదని చెప్పారు. ఈ రైలు గౌహతి -న్యూ జల్పాయిగురి మధ్య 411 కి.మీ దూర రైలు ప్రయాణాన్ని 5 గంటల 30 నిమిషాల్లో కవర్ చేస్తుంది. ఇది అత్యంత వేగవంతమైన రైలు. ఇది ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గించనుంది. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీస్ వారానికి ఆరు రోజులు నడుపుతామని రైల్వే అధికారులు చెప్పారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లోని ఎగ్జిక్యూటివ్ చైర్ కారు ఒక్కొక్కటి 52 సీటింగ్ కెపాసిటీని కలిగి ఉన్నాయి.

# పార్లమెంట్ ప్రజాస్వామ్యానికి వేదిక

**యాదృచ్ఛికంగా ఎన్టీఆర్ శతజయంతి రోజే ప్రారంభం**
**నీతి ఆయోగ్ సమావేశంలో జగన్ అభూతకల్పనలు**
**టిడిపి ఎంపి కనకమేడ రవీంద్ర కుమార్**

న్యూఢిల్లీ,మే29(): పార్లమెంట్ భవనం దేశ సంపద కాబట్టి ఆ వేదికను తాము ప్రజాస్వామ్యానికి దిక్సూచిగా భావిస్తున్నామని టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ అన్నారు. ఎన్టీఆర్ 100వ పుట్టిన రోజున నూతన పార్లమెంట్ ప్రారంభం కావడం యాదృచ్ఛికమే అయినా.. గర్వకారణంగా భావిస్తున్నామని అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ... నీతి ఆయోగ్ సమావేశంలో సీఎం జగన్ చెప్పిందొకటి.. నిజానికి చేస్తున్నది మరొకటన్నారు. రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలపై వ్యక్తిగత కక్షపూరిత రాజకీయాలతో నచ్చని పారిశ్రామికవేత్తలను తరిమేస్తున్నారని విమర్శించారు. అమర్ రాజా బ్యాటరీస్ సంస్థ ఏపీ నుంచి తెలంగాణకు ఎలా వెళ్లిపోయిందో అందరికీ తెలుసన్నారు. కానీ నీతి ఆయోగ్ సమావేశంలో పెట్టుబడులు, కొత్త పరిశ్రమలు అంటూ సీఎం జగన్ మాట్లాడారని మండిపడ్డారు. ఏ రాష్ట్రమైనా అప్పులు చేయడం సహజమని.. కానీ ఆ అప్పులు అభివృద్ధికి, సంపద సృష్టికి ఉపయోగపడాలన్నారు. ఏపీలో మాత్రం ప్రభుత్వం చేసే అప్పు అవినీతి విలయతాండవం చేయడానికి దోహదపడుతోందని ఆరోపించారు. సంపద సృష్టి లేకపోగా.. ఉన్న సంపద ఆవిరైపోతోంద న్నారు. సంక్షేమం పేరుతో రూ. లక్షల కోట్లు లెక్కలు లేకుండా దారిమళ్లుతున్నాయని మండిపడ్డారు. ఏపీలో నేటి వరకు శంఖస్థాపనలు తప్ప ఏ ఒక్క ప్రాజెక్టు ప్రారంభం కాలేదని తెలిపారు. నీతి ఆయోగ్ సమావేశంలో జగన్ చెప్పినవన్నీ అవాస్తవాలు, అభూత కల్పనలు అంటూ ఎంపీ వ్యాఖ్యానించారు.మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్యకేసులో అవినాశ్ రెడ్డిని ఎలా కాపాడాలి అన్నదే ఎజెండాగా పెట్టుకున్నరాన్నారు. మీడియాకు మాత్రం తేదీలు మార్చి పాత ప్రెస్‌నోట్లే ఇస్తున్నారన్నారు. హోంమంత్రి అమిత్ షా తో జగన్ ఏం చర్చించారో చెప్పాలని డిమాండ్ చేశారు. అవినాశ్‌రెడ్డిని సీబీఐ అరెస్టు చేయడానికి కర్నూలుకు వెళ్తే రాష్ట్ర ప్రభుత్వమే శాంతిభద్రతల సమస్యను సృష్టించి అరెస్టు చేయనీయకుండా అడ్డుకుందన్నారు. హత్య విషయం సీఎం జగన్‌కు ముందే తెలుసు అంటూ సీబీఐ ఆరోపించిందన్నారు. ఈ ఆరోపణను జగన్ ఖండించలేదని.. ఎలాంటి ప్రకటన చేయలేదని తెలిపారు. జగన్ మౌనం హత్యలో ఆయన పాత్రపై సందేహాలను రేకెత్తించేలా ఉందన్నారు. దీనికి తోడు ఆయన అర్ధరాత్రి కేంద్ర హోంమంత్రిని కలవడం మరింత చర్చనీయాంశంగా మారిందని కనకమేడన రవీంద్రకుమార్ పేర్కొన్నారు.



# ముసలినేతల పరస్పరపరామర్శలు

**మేనిఫెస్టో గురించి బాబు మాట్లాడడం సిగ్గుచేటు**
**మహానాడుతో మరోమారు మోసానికి బాబు సిద్ధం**
**వైసిపి నేతల ఘాటు విమర్శలు**

విజయవాడ,మే29:మేనిఫెస్టో అంటే సినిమా కాదంటూ, అందుకే విడతల వారీగా విడుదల చేస్తానని చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదం అని వైసీపీ నేతలు విమర్శించారు. అసలు చంద్రబాబుకు మేనిఫెస్టో అంటే చిత్తు కాగితంతో సమానం అని అన్నారు. ముసలి బ్యాచ్ ఒకరికొకరు పలకరించుకోవడానికే మహానాడు పెట్టారని ఎద్దేవా చేశారు. మహానాడు క్రమంలో ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, మంత్రులు విడుదల రజిని, మేరుగు నాగార్జున, వేర్వేరుగా టీడీపీపై విమర్శలు గుప్పించారు. మేనిఫెస్టో గురించి చంద్రబాబు మాట్లాడడం సిగ్గు చేటని మంత్రి విడుదల రజిని అన్నారు. తొలి విడత అంటూ దాన్ని విడుదల చేయడం ఏంటో అంటూ తల పట్టుకున్నారు. తమ నాయకుడు మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్‌గా భావిస్తారని చెప్పారు. ఇచ్చిన హామీల్లో 98 శాతానికి పైగా నెరవేర్చి ప్రజల బతుకుల్లో జగనన్న వెలుగులు నింపారన్నారు. కానీ చంద్రబాబు 2014లో 600కు పైగా హామీలు ఇచ్చి ఒక్కటి కూడా నెరవేర్చలేదు అన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని తిట్టడానికే మహానాడు పెట్టుకుంటారంటూ కామెంట్లు చేశారు.

# మీ మేనిఫెస్టో..మా మేనిఫెస్టోపై చర్చిద్దామా

**కర్నాటక నుంచి కొట్టుకొచ్చి కాపీ కొట్టి పెట్టారు**
**గత ఎన్నికల్లో హామీలు ఎందుకు ఇవ్వలేదో**
**చంద్రబాబును పొగడడానికే మహానాడు పెట్టారు**
**మండిపడ్డ మాజీమంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని**



విజయవాడ,మే29(:చంద్రబాబు విడుదల చేసిన మ్యానిఫెస్టో బోగస్ అని మాజీమంత్రికొడాలి నాని మండిపడ్డారు. 2014, 2019 నాటి మీ మేనిఫెస్టోపై చర్చ పెడదాం. చంద్రబాబు ఏం అమలు చేశాడో? ఏపీ సీఎం జగన్ ఏం చేశారో చర్చిద్దాం అంటూ నాని సవాల్ చేశారు. కర్ణాటక ఎన్నికలలో బీజేపీ, కాంగ్రెస్ వాళ్లు ఇచ్చిన హామీలను కాపీ కొట్టుకొచ్చి ఇక్కడ హామీ ఇచ్చారు. ఆల్ ఫ్రీ బాబు అని వైఎస్ఆర్ గతంలో అనే వారు. 2014లో చంద్రబాబు 650 వాగ్దానాలు చేశారు. వాటిని అమలు చేయిస్తామని మోదీ, పవన్ కల్యాణ్ అప్పట్లో చెప్పారు. మరి వాటిని ఎందుకు అమలు చేయలేదో చెప్పాలని కొడాలి నాని నిలదీశారు. రైతు రుణమాఫీ అని చెప్పి కనీసం పది శాతం కూడా చేయలేదు. డ్వాక్రా రుణమాఫీ, కేజీ టు పీజీ ఉచిత చదువులు, నిరుద్యోగ భృతి అని చెప్పి ఏవైనా చేశారా? విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు ఇస్తానని చెప్పి ఇచ్చారా? అని నాని ప్రశ్నించారు. ఎన్టీఆర్ వందవ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేకంగా ఏమీ చేయలేదని మాజీ మంత్రి కొడాలి నాని విమర్శించారు. ఎన్టీఆర్ శత దినోత్సవ వేడుకల పేరుతో టీడీపీ అధినేత చంద్రబాబు తన భజన చేయించుకున్నారన్నారు.

# సంపాదకీయం

మంగళవారం 30-05-2023

## ప్రజల ఎజెండాకు దూరంగా రాజకీయాలు !

విద్వేషాలు, విభేదాలతో రాజకీయాల్లో నెగ్గుకు కావడం కుదరదు. పార్లమెంట్ సమావేశాలను బహిష్కరిసత్తా వచ్చిన విపక్షాలు ఇప్పుడు..పార్లమెంట్ భవన ప్రారంభోత్సవాన్ని కూడా బహిష్కరించి చరిత్రలో ఓ చెరిగి పోలేని మచ్చను లిఖించుకున్నారు. పార్లమెంట్ ఎవరు ప్రారంభించాలో నిర్ణయించే అధికారం ప్రభుత్వానిదే. ప్రధానిని తక్కువచేసి మాట్లాడడం భారత రాజ్యాంగంలో కుదరదు. రేపు వీరు ఎన్నికైతే పాత పార్లమెంటు నే ఉపయోగిస్తామని చెప్పగలరా అన్నది స్పష్టం చేయాలి. విభేదాలు వేరు..నిర్ణయాలు వేరన్నది గమనించి వుంటే బాగుండేది. ఇకపోతే అధికారంలో ఉన్నప్పుడు యూపిఎ పదేళ్ల కాలంలో చేసినన్ని తప్పులు లెక్కించడానికి సమయం సరిపోదు. పదేళ్లలో దేశాన్ని వెనక్కి నెట్టిన ఘనులు వీరు. ఇవన్నీ ప్రజలు ఇంకా మరచిపోలేదు. వీటిని విస్మరించి బిజెపి చేస్తున్న పాలనపై విమర్శలు చేయడం ద్వారా తమ తప్పులను కప్పిపుచ్చుకోవడం కుదరదు. దమ్ములంటే తాము చేసి తప్పులను, తప్పుడు నిర్ణయాలపై చర్చకు రావాలి. ఇకపోతే ఎంతసేపు విభజించు పాలించు అన్న రీతిలో కులమతాలను రెచ్చగొట్టి అధికారంలోకి రావడం కూడా కుదరకపోవచ్చు. కేవలం బిజెపి హిందుత్వాన్ని ప్రోత్సహింస్తోందని చెప్పడం ద్వారా మైనార్టీ ఓట్ల కోసం వెంపర్లాడే రాజకీయాలను అన్ని పార్టీలు దూరం పెట్టాలి. నిజానికి మైనార్టీల సంతుష్టీ కరణతో విభజన రేఖలు గీస్తున్నది రాజకీయ పార్టీలే. అన్ని వర్గాలను సమానంగా చూసే రాజకీయాలు దేశానికి అవసరం. ఇప్పటికే మత ప్రాతిపదికన దేశం విచ్ఛిన్నం అయ్యింది. దేశ విభజన జరిగింది. ఇంకా ఆ పీడకల నుంచి మనం బయటపడలేదు. ఈ క్రమంలో సమాజంలో జరుగు తున్న అకృత్యాలను ఎవరు చేసినా..చేపట్టినా నిర్ద్వందంగా ఖండించాల్సిందే. అఘాయిత్యాలను ఎత్తి చూపాల్సిందే. ప్రజా సంక్షేమానికి పోరాడాల్సిందే. ప్రజల కష్టసుఖాలను తెలుసుకుని మంచి పాలన అందించేందుకు అసవరమైన సూచనలు ఇవ్వాల్సిందే. కానీ ఇంకా దేశంలో సగం జనాభాగా అవుతున్న వారిని కూడా మైనార్టీలుగా చూపుతూ.. ఓటు బ్యాంకుగా చూసే దుస్థితి పోవాలి. వారిని ఈ దేశ సంస్కృతి లో భాగంగా చూడాలి. అలాగే సమస్యలను అజెండాగా చేసుకుని పోరాడితే తప్ప ప్రజలు నమ్మరని గుర్తించాలి. ప్రధానంగా ఈ దేశంలో కమ్యూనిస్టులు ఇంకా మేల్కోవడం లేదు. పడికట్టు పదాలతో ప్రజలను భ్రమల్లో పెట్టి రాజకీయ పబ్బం గడపాలనుకోవడం తప్పుకాక మరోటి కాదు. ప్రజల్లో ఐక్యతా నినాదాన్ని తీసుకుని రావాలి. కలసి పనిచేయాలన్న సంకల్పంతో ముందుకు సాగితే తప్ప ప్రజలు నమ్మరు. సమస్యలపై పోరాటం ప్రాతిపదికగా కమ్యూనిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలి. అంతేగాని హిందుత్వ పేరుతో హిందువులను కించపరిచే రాజకీయాలు చేయడం మానాలి. ఎంతసేపు ఆర్ఎస్ఎస్ చేతుల్లో కేంద్రం కీలుబొమ్మగా మారిందనీ..మోదీ సర్కారు నియంతృత్వ విధానాలను అవలంబిస్తోందని, హిందుత్వ విధానాలు అవలంబిస్తోందని వామపక్ష నేతలు చేస్తున్న విమర్శలు హిందువులను అవమానించడం తప్ప మరోటి కాదు. మతోన్మాదం విషయంలో లెఫ్ట్ రెండు నాల్కల ధోరణితో ఉంది. హిందువులు ఏదైనా చేస్తే దానిని భూతద్దంలో చూపించి హిందూ మతోన్మాదం అన్న ముద్ర వేస్తున్నారు. ముస్లిం తీవ్రవాదాన్ని మాత్రం గట్టిగా ఖండించడంలో నాలుకలు మడతపడే స్తున్నారు. ఈ జాడ్యం నుంచి వారు బయటపడక పోవడంతో హిందువుల్లో లెఫ్ట్ పార్టీల పట్ల తీవ్ర వ్యతిరేకత ఏర్పడుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఇస్లామిక్ టెర్రరిజం విషయంలో కఠినంగా లెఫ్ట్ ఉండలేక పోతోంది. మతోన్మాద రాజకీయాలను భాజపా సర్కారు ప్రోత్సహి స్తోందని.. గత తొమ్మిళ్లలో మహిళలు, దళితులు, మైనారిటీలపై దాడులు విపరీతంగా పెరిగి పోయాయని అంటున్న వారు ఐఎస్ ఉగ్రవాదుల ఊచకోతను తీవ్రంగా వ్యతిరేకించి అందుకు అనుగుణంగా ఉద్యమించ లేకపోతున్నారు. ఇక లెఫ్ట్ ఐక్యత లేదా విలీనం విషయంలో సిపిఐ ఎప్పుడూ ఉదారంగా మాట్లాడుతుంటుంది. కానీ సిపిఐకి బలం లేకుండా పోయింది. ఇటీవల ఉన్న జాతీయ పార్టీ ముద్రను కూడా కోల్పోయింది. ప్రతిసారీ జరిగే లెఫ్ట్ సమావేశాల్లో ఐక్యత, ఐక్య పోరాటల గురించి చెబుతున్నా కార్యాచరణ అన్నది లేకపోవడం కారణంగా కమ్యూనిస్టులు ముందుకు సాగడం లేదు. అందుకే ఒక్కో రాష్ట్రంలో అధికా రాన్ని కోల్పోతున్నారు. సత్వర రాజకీయ అవసరాలపైనా చర్చించి ప్రజల్లో నమ్మకం కలిగేలా చేస్తే తప్ప లెఫ్ట్‌కు అవకాశాలు లేవనే చెప్పాలి. ఈ క్రమంలో తమ ఆలోచనలకు దగ్గరగా ఉన్న లౌకిక, ప్రజాస్వామ్య పార్టీలతో కలిసి ఐక్య కార్యాచరణ రూపొందించాలి. వామపక్ష ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలి. రానున్న రోజుల్లో దేశ రాజకీయాల్లో కీలక భూమిక పోషించేలా లెఫ్ట్ పార్టీలు ముందుకు రావాలి. ఈ క్రమంలో లెఫ్ట్ పార్టీలు నిర్మాణాత్మక రాజకీయాలకు పూనుకుంటే తప్ప ప్రజలు నమ్మరు. కనీసం వచ్చే ఎన్నికలు లక్ష్యంగా ఇప్పటి నుంచే ఈ రకమైన భావజాలంతో ముందుకు సాగితే ఫలితం ఉండొచ్చు. ఇకపోతే వారు తమ ఉనికిని మరచి రాజకీయాలు చేయడం వల్లనే ప్రజలకు దూరమవుతూ వచ్చారు. అందుకే వామపక్షాల ఐక్యత అన్నది నినాదంగా మారుతోంది. ఏళ్లుగా ఈ విషయంలో తర్జనభర్జనలే తప్ప కార్యాచరణ లేకుండా పోవడానికి వారి పిడి వాదాలే కారణం. ప్రపంచం అంతా మారుతోంది. ఏ దేశమైనా సమస్యలతోనే పోరాడుతోంది. వీరు నమ్ముతున్న చైనా కూడా ప్రజల సమస్యలను ఎజెండా చేసుకునే పోరాడుతోంది. అయినా అక్కడ ఇస్లాంకు స్థానం లేకుండా అణచి వేస్తున్నారు. దీనిని ఇక్కడి కమ్యూనిస్టులు గుర్తించరు. ప్రస్తావించరు. చైనా తీరును ఎండగట్టరు. కానీ భారతదేశంలో కలసిమెలసి జీవించే విధంగా ప్రజలు ముందుకు సాగుతున్నా..వీరు ఆజ్యం పోస్తుంటారు. ఈ ప్రయత్నాల నుంచి వారు బయటప పడాలి.

# తోకపార్టీలుగా మారుతున్న కమ్యూనిస్టులు

## సీట్ల కోసం అధికార బిఆర్ఎస్‌తో చెలిమి

హైదరాబాద్,మే29: కమ్యూనిస్టులు తెలంగానలో మరోమారు పొత్తులతో సీట్లు కొట్టేయాలన్న ఎత్తులు వేస్తున్నారు. మునుగోడులో తమదే విజయం అన్న ధీమాలో ఉన్నారు. అందుకే ఇప్పుడు తమ పాతసీట్లపై కన్నేశారు. కనసీం ఓ పదిపదిహేను సీట్లననయినా బిఆర్ఎస్ నుంచిరాబట్టుకోవాలని ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఈ క్రమంలో వీరతాళ్లు వేసుకుని గ్రామాల్లో ఉపన్యాసాలు దంచుతున్నారు. ప్రజలను కలుపుకుని పోరాడాలన్న ఆకాంక్ష కమ్యూనిస్టు కార్యకర్తల్లోఉన్నా నేతలు ముందరి కాళ్లకు బంధం వేస్తున్నారు. ఇతర పార్టీలతో పొత్తులకు వెంపర్లాడుతున్న లెఫ్ట్ నేతలు సంస్థాగతంగా బలహీనం అవుతున్నాయి. గతంలో కమ్యూనిస్టులకు ఉన్న ప్రజాదరణ కాలక్రమేణా కనుమరుగవుతోంది. మారుతున్న కాలానుగుణంగా సిద్ధాంతాలను మార్చుకోకపోవడం లేదు. వీరు ఎంతసేపూ మరో పార్టీకి తోకపార్టీగా మారడం మినహా గట్టిగా చేస్తున్న ప్రయత్నాలు చేయడం మానేశారు. తెలంగాణలో పూర్తిగా అదృశ్యం అయిన లెఫ్ట్ పార్టీలు..మళ్లీ కెసిఆర్ తోక పట్టుకుని నడిచే ప్రయత్నం చేస్తున్నారు. కెసిఆర్ నీడలో బిజెపిని విమర్శించడం తప్ప సమస్యలపై సమరం చేసిన సందర్భాలు శూన్యం. అయినా ఆ పార్టీల్లో ఆత్మవిమర్శ అన్నది మచ్చుకైనా కానరావడం లేదు. పోరాటాల్లో ఆరితేరిన లెఫ్ట్ పార్టీలు ఎందుకనో ప్రజల్లో స్థానం సంపాదించు కోలేక పోతున్నారు. లెఫ్ట్ బలహీనం కారణంగా ఇతర రాజకీయ పార్టీలు తమ స్థానాలను పదిలం చేసుకోవడంతో పాటు బలపడుతున్నాయి. ప్రజాస్వామ్యంలో బలమైన ప్రతిపక్షం అవసరం. అందుకు లెఫ్ట్ పార్టీలు విభేదాలు పక్కకు పెట్టి కనీసం కూటమిగా అయినా ముందుకు సాగాలి. కానీ కేంద్రంలో మోడీకి వ్యతిరేకంగా కూటమి అవకాశాలను వారే దెబ్బతీస్తున్నారు. విలీనం కావాలన్న ఆశ ఎలాగూ నెరవేర నప్పుడు కనీసం కూటమిగా ముందుకు సాగాలన్న గట్టి నిర్ణయం తీసు కోవడం లేదు. ప్రస్తుతం దేశం క్లిష్టపరిస్థితులను ఎదుర్కొంటోందనీ.. ఈ దశలో వామపక్షాల ఐక్యత అత్యవసరమని పలు వామపక్ష పార్టీల నేతలు అభిప్రాయపడ్డారు. విద్యార్థులు, యువత, మహిళలు, రైతులు, బ్యాంకు ఉద్యోగులు,

మేధావులు వేర్వేరు రూపాల్లో నిరసన గళం వినిపిస్తున్నారు. ఇది మరింత విస్తృతమవ్వాల్సి ఉంది. ఇందుకు కమ్యూనిస్టులు నిస్వార్థంగా అడుగులు వేయడం లేదు. అందుకే భాజపా వ్యతిరేకగళాలు ఒకేతాటి మీదికి రావాలన్న ఆకాంక్ష బలంగా వినిపిస్తున్నా కార్యరూపంలోకి రావడం లేదు. లౌకిక, ప్రజాస్వామ్య, వామపక్ష శక్తులు, మేధావులు, సిద్ధాంత కర్తలు, మైనారిటీలు, దళితులందరూ ఒకే వేదిక మీదకు రావడంపై తక్షణం దృష్టిపెట్టాల్సి ఉంది. వామపక్ష కూటమి విదేశాల్లో విజయాలపై చర్చిస్తున్నా దేశంలో మాత్రం అందుకు అనుగుణంగా అడుగులు పడడం లేదు.

# మండుతున్న ఎండలతో ప్రజల బెంబేలు

## జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు

నిజామాబాద్,మే29: జిల్లాలో రాష్ట్రంలోనే రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దాదాపు 42డిగ్రీలకుఎ చేరువలో నమోదు అవుతున్నాయి. దీంతో ప్రజలు బయటకురావడానికే జంకుతున్నారు. ఉదయం 9 గంటల నుంచే వేడి, ఉక్కపోత ఉండటంతో బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఎండవేడిమితో అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. పని నిమిత్తం ఎండలో బయట వెళ్లినప్పుడు తప్పనిసరిగా రక్షణ కవచాలు ధరించాలని, కళ్లకు రక్షణగా కళ్లద్దాలు, నెత్తిన టోపీ, వేడిగాల్పుల నుంచి చెవులు, ముక్కుకు రక్షణగా రుమాలు కట్టుకోవాలని చెబుతున్నారు. వడదెబ్బ తగలకుండా ఎక్కువ నీరును విడతల వారీగా తాగాలని, పుచ్చకాయలు, కొబ్బరినీళ్లు, పండ్లరసాలు ఎక్కువగా తీసుకోవాలని పేర్కొంటున్నారు. ఓఆర్ఎస్ పొట్లాలు దగ్గర ఉంచుకుంటే ఉత్తమం. వృద్ధులు, గర్భిణులు, బాలలు ఎండలో వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. దీంతో చాలామంది తమ పనులు వాయిదా వేసుకుంటున్నారు. ఎండ లేని సమయంలో అంటే ఉదయం 9 లోపు, సాయంత్రం 6 తర్వాత తమ పనులు చేసుకోవడానికి ప్రణాళిక రూపొందించుకుంటున్నారు. ఎప్రిల్‌లోనే మండుతున్న ఎండలు మే నాటికి ఎలా ఉంటాయోనన్న భయం సర్వత్రా వ్యక్తమవుతున్నది. వచ్చే వారంలో ఉష్ణోగ్రతలు 43 డిగ్రీల నుంచి 45 డిగ్రీల మేరకు నమోదయ్యే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లినా ఎండ వేడి నుంచి తట్టుకునేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. మే నెలలో వడగాల్పులు ఎక్కువగా వీచే అవకాశాలు ఉన్నాయని అధికారులు భావిస్తున్నారు. తీవ్రమైన ఎండలతో రహదారులన్నీ నిర్మానుష్యంగా మారి ఎడారిని తలపింపజేస్తున్నాయి. కోల్‌బెల్ట్ ఏరియాలు ఎండలు మండుతున్నాయి. రామగుండం, పెద్దపల్లి, గోదావరిఖని తదితర ప్రాంతాల్లో ప్రజలు అల్లాడుతున్నారు.

# ఆర్థిక వ్యవస్థపై కార్పోరేట్ విధానాల ప్రభావం

## కుదేలవుతున్న గ్రామీణ ఆర్థిక వ్యవస్థ

## మాంద్యం నుంచి ఒడ్డున పడే చర్యలు శూన్యం

న్యూఢిల్లీ,మే29: మోడీ సర్కార్ వచ్చాక ఆయన తీసుకున్న నిర్ణయాలు కేవలం ధనికవర్గాలకే మేలు చేశాయి. నిజానికి దేశంలో ధనిక, పేద వ్యత్యాసం బాగా పెరిగిపోయింది. కేవలం కొన్ని కుటుంబాలే సంపద ఫలాలు అనుభవిస్తున్నాయి. ఆర్థిక మాంధ్యం, నిరుద్యోగం, ధరల పెరుగుదల, కుల, మత, వర్ణ వివక్ష తీవ్ర రూపం దాల్చాయి. మోదీ ప్రభుత్వం దేశాన్ని విపత్తులోకి నెట్టేసింది. కార్పొరేట్ శక్తుల అనుకూల, ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తోంది. నోట్ల రద్దు, జీఎస్టీ వల్ల సామాన్య ప్రజల్లో కష్టాల్లో మగ్గుతున్నారు. నల్లధనాన్ని వెలికితీస్తానన్న మోదీ.. ఆ దిశగా చర్యలేవీ చేపట్టలేదు. మహిళలు, దళితులు, మైనారిటీలపై వందల సంఖ్యలో దాడులు పెరిగిపోయాయి. నిరుద్యోగాన్ని నిర్మూలించడంలో మోదీ విఫలమయ్యారు. ఫలితంగా రెండేళ్లలో దేశంలో 3.5 శాతం మేర నిరుద్యోగం పెరిగింది. భాజపా ప్రభుత్వం పూర్తిగా నియంతృత్వ ధోరణిని అవలంబిస్తోంది. ఈ ప్రభుత్వ వైఖరితో ప్రజాస్వామ్య ఉనికికే ప్రమాదం ఏర్పడింది. రైతులు, కార్మికులు, మహిళలు, మైనారిటీలు, యువత.. ఇలా అన్ని వర్గాల్లోనూ అసంతృప్తి నెలకొంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మొత్తంగానే ఆర్థికమాంద్యం దిశగా అడుగులు వేస్తోంది. ప్రస్తుతం ఉన్న ద్రవ్యోల్బణానికి విరుగుడుగా ఆర్థికమాంద్యాన్ని ప్రయోగిస్తున్నారు. ఇటువంటి పరిస్థితిలో ఎగుమతులు పెరగడం మాట అటుంచి తగ్గే ప్రమాదం ఉంది. ఇక గృహాల, భూముల మార్కెట్ విలువలను కృత్రిమంగా పెంచడం ద్వారా మన దేశంలో అంతగా ఫలితాన్ని సాధించడం లేదు. ఒక చిన్న సామాజిక తరగతిని మరింత ధనవంతులుగా చేయడానికి మాత్రమే అది తోడ్పడుతుంది. మొత్తంగా చూస్తే మన దేశ ఆర్థిక వృద్ధి అనేది పెరుగుతుందని ఆశించడానికి ఏ కారణమూ కనిపించడంలేదు. పైగా అది తగ్గుముఖం పడుతోందని చెప్పడానికి తగిన కారణాలు ఉన్నాయి. పెట్టుబడుల వృద్ధి రేటు తగ్గుతోంది. ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్న నేపథ్యంలో వినిమయం తగ్గుతోంది. ఐఎంఎఫ్ కూడా ప్రైవేటు వ్యక్తుల వినిమయంగాని, పెట్టుబడులు గాని పెరగని కారణంగానే భారతదేశ ఆర్థికవృద్ధి తగ్గుముఖం పట్టనున్నట్టు చెప్తోంది. ఇంత తేడా ఉన్నప్పుడు ప్రభుత్వ వ్యయం పెంచడం ద్వారా దానిని అధిగమించగలిగే పరిస్థితి ఎటుతిరిగీ లేనే లేదు. ఇన్ని పరిమితులు ఉన్నప్పటికీ ప్రభుత్వం తాను ఏయే పద్దుల మీద ఖర్చు చేస్తోందో ఆ ఖర్చు కేటాయింపులను మార్చితే మన ఆర్థిక వ్యవస్థలో వృద్ధిని ప్రేరేపించే అవకాశాలు ఉన్నాయి. సరుకుల ఉత్పత్తి ప్రధానంగా చిన్న, మధ్య తరహా పరిశ్రమల్లో జరుగుతుంది. ఆ పరిశ్రమలకు మిగిలే లాభాలు చాలా తక్కువగా ఉంటాయి. అంతేగాక, ఆ చిన్న పరిశ్రమల యజమానులు తమ వద్దకు వచ్చిన సొమ్మును మళ్ళీ పెట్టుబడి రూపంలోనో, ఖర్చు రూపంలోనో మార్కెట్ లోకి మరోసారి పంపిస్తారు. ఆ విధంగా శ్రామిక ప్రజలకు నేరుగా అందేలా ప్రభుత్వం ఖర్చు చేస్తే అది రెండు, మూడింతలు మార్కెట్ లో వినిమయం జరగడానికి, అంటే డిమాండ్ పెరగడానికి దోహదపడుతుంది. అదే మౌలిక వసతుల కల్పన ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తే అప్పుడు ఆ ఖర్చులో ఎక్కువ భాగం దిగుమతుల కోసం గాని, ప్రాజెక్టులు చేపట్టిన కార్పొరేట్ల దగ్గర మిగులు రూపంలో గాని ఉండిపోతుంది. మార్కెట్ లోకి ఎక్కువ భాగం రావడం అనేది ఉండదు. అందువలన మార్కెట్ లో డిమాండ్ పెరగడానికి అంతగా దోహదపడదు. ఈ క్రమంలో దేశీయ ఆర్థిక విధానం అవసరం. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకునేందుకు అవసరమైన చర్యలకు ఉపక్రమించాలి. దేశ స్ఫూర్తిని పరిరక్షించుకోవడానికి, భాజపా వ్యతిరేక శక్తులను ఐక్యం చేయడానికి ఇదే సరైన సమయం అంటున్న నేతలు అందుకు కార్యాచరణ గురించి చర్చించి ఉంటే బాగుండేది.

# కౌన్సిల్ సమావేశంలో పట్టాలు పంపిణీ పై రగడ



నంద్యాల మా ప్రతినిధి మే 29 విభారె న్యూస్ :-నంద్యాల మున్సిపల్ కార్యాలయం లో కౌన్సిల్ సాధారణ సమావేశం సోమవారం నిర్వహించారు. ఛైర్ పర్సన్ మహాబున్నిసా అధ్యక్షతన తో కమిషనర్ ఆధ్వర్యంలో సభ కార్యక్రమం జరిగింది. . అజెండా లోని 14 అంశాలను కౌన్సిలర్లు కు సభా లో వినిపించారు. వాటిలో రెండు అంశాలపై అధికార పార్టీ కౌన్సిలర్లు వ్యతిరేకించడంతో రెండు అంశాలను రద్దు చేశారు . మిగతా అంశాలపై ఛైర్ పర్సన్ మహాబున్నిసా ఆమోదం తెలిపారు. షాపింగ్ కాంప్లెక్స్ సవాల్ పెడితే ఎవరు రానందున పాత వారికే సవాల్ పెట్టేంత వరకు షాపులు పాత వారికి కెటాయించామని అధికారులు తెలిపారు. నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం లో అవకతవకలు జరిగాయని కృష్ణ మోహన్ మండిపడ్డారు. ఒకే ఇంట్లో నలుగురికి ఇంటి పట్టాలు మంజూరు చేశారని వాలంటరీలు ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం పై కమిషనర్ రవి చంద్రా రెడ్డి అటువంటి పట్టాలను రద్దు చేస్తామని తెలిపారు. .ఇండిపెండెంట్ కౌన్సిలర్ ఖండే శ్యామ్ సుందర్ లాల్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ కళాశాల లో ఐటిఐ కళాశాల దాతల పేరు పెడితే బాగుంటుందని సూచించారు. .504 సర్వే నెంబరు లోగల ఎకర వైయస్ ఆర్ పార్టీ పార్టీ కార్యాలయం కు అధికార పార్టీ కౌన్సిలర్లు ఆమోదం తెలపగా. టిడిపి కౌన్సిలర్లు వ్యతిరేకించారు. దీనిపై అధికార ప్రతి పక్ష కౌన్సిలర్లు మాటలు యుద్ధం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ రవి చంద్రా రెడ్డి. హెల్త్ ఆఫీసర్ అంకిరెడ్డి. ఎమ్ ఈ ఓ రమణ మూర్తి . డీఈలు మదు కుమార్. జయ భారత్ రెడ్డి. శ్రీనివాసులు రెడ్డి. . ఆర్ ఓ వర ప్రసాద్. టౌన్ ప్లానింగ్ అధికారి నరసింహ మూర్తి. . శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి. . తదితరులు పాల్గొన్నారు.




# దేవస్థానము నందు నూతనముగా ప్రసాదం పోటు ను పరిశీలించిన ప్రభుత్వ అధికారులు.

కౌతాళం మే 29 విభారె న్యూస్.శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థానం నూతనముగా ప్రసాదం పోటు ఏర్పాటు చేయుటకు సూపరింటెండింగ్ ఇంజనీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సోమవారం రోజు పరిశీలించారు. వీరి వెంట దేవస్థానం కార్యనిర్వహణాధికారిణి వాణి, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, దేవస్థానం చైర్మన్ నాగరాజు గౌడ్ పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

## ఏపీడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలపై డిమాండ్ డే.డిపిఆర్వో ముందు ధర్నా ,కలెక్టర్ కు వినతి.



కర్నూల్ ప్రతినిధి మే 29 విభారే న్యూస్‌రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ఏపీడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ప్రతి జిల్లా నియోజకవర్గ కేంద్రాల్లో డిపిఆర్వో కార్యాలయాల ముందు జర్నలిస్టుల సమస్యల సాధనకై జర్నలిస్టుల డిమాండ్ డే ను కర్నూలు డిపిఆర్వో కార్యాలయం ముందు నగర అధ్యక్షులు శివకుమార్ అధ్యక్షత న ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరంట్లప్ప, నగర ప్రధాన కార్యదర్శి నాగేంద్ర,సీనియర్ నాయకులు సత్యనారాయణ గుప్తా, పానుగంటి చంద్రయ్య,ప్రజాశక్తి స్టాఫ్ రిపోర్టర్ ఎం. యూ వినయ్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రమోహన్ లు మాట్లాడుతూ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు ఇవ్వడానికి కూడా ఇన్ని జి.ఓ లు ఇంత హడావుడి చేయడం ఈ ప్రభుత్వానికే చెల్లుతుందన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పెట్టినాన్ని ఆంక్షలు ఎపుడు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న పత్రికలపై పలు రకాల షరతులు విధించి చిన్న పత్రికల ఉనికి లేకుండా చేస్తున్నారన్నారు. వేల కోట్ల కుంభకోణాలు,సంక్షేమ పథకాలతో కోట్లు ఖర్చు చేస్తున్నారు. జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డును ఇవ్వడంలో ఎందుకు ఇంత కక్ష్య సాధింపు చర్యలు చేస్తున్నారని ప్రశ్నించారు. జర్నలిస్టుల సమస్యలు పరిస్కారం చూపెదాక ఉద్యమం ఆగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల డిమాండ్లలోప్రతి మండల జర్నలిస్టుకు అక్రిడేషన్ ఇవ్వాలి. చిన్న పత్రికలకు పాత విధానంలోనే అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలి. అక్రిడేషన్ కమిటీల్లో ఏపీడబ్ల్యుజెఎఫ్ ,ఏపీబీజేఏ లకు ప్రాతినిధ్యం కల్పించాలి. జర్నలిస్టుల పై దాడుల నివారణకు హైపవర్ కమిటీని నియమించాలి. జర్నలిస్టులకు గృహవసతి, పెన్షన్ సదుపాయం కల్పించాలి. కార్మిక బీమా ,ఆరోగ్య బీమా సదుపాయం కల్పించాలి. మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి. మీడియా అకాడమిలో ఏపీడబ్ల్యుజెఎఫ్ కు ప్రాతినిధ్యం ఇవ్వాలన్నారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన కు డిమాండ్లతో కూడిన వినతిని అందించారు. కలెక్టర్ సృజన మాట్లాడుతూ ఈ డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి



తీసుకెళ్తానని, అందరికి న్యాయం జరిగేలా చూస్తామని రేపు 30 న అక్రిడేషన్ కమిటీ ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ సత్యన్నా ,ఏపీడబ్ల్యుజెఎఫ్ ఉపాధ్యక్షులు రమేష్,సహాయ కార్యదర్శి శ్రీరాములు,నాయకులు బ్రహ్మయ్య,రఫీ,చెన్నయ్య,మధు,శ్రీనాథ్ రెడ్డి, నాగరాజు,మౌలాలి,తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియను డ్రోన్ లభ్యం

నల్గొండ నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం ఆకారం గ్రామం సమీపంలో విమానం ఆకారంలో ఉన్న డ్రోన్ పొలాల్లో లభ్యం అయింది. అడవిలో గొర్రెల కాపరికి ఏరోప్లేన్ ఆకారంలో ఉన్న డ్రోన్ కనబడింది. దాంతో ఆ గొర్రెల కాపారి డయల్ 100కి కాల్ చేసి విషయం చప్పాడు. పోలీసులు అక్కడి చేరుకుని డ్రోన్ ను శాలిగౌరారం పోలీస్ స్టేషన్ కి తరలించారు. అది ఎక్కడి నుంచి వచ్చింది ఎవరు దీన్ని ఆపరేట్ చేశారు అన్న విషయాలపై పోలీసులు విచారణ చేస్తున్నారు.

## సుగాలీ కాలనీలోని మురుగు వెళ్లే దారేది ?

మైలవరం మురుగునీరు వెళ్లే ప్రధాన టూమును పూడ్చివేయడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు సమస్తను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోవడంతో వారు ఆందోళనకు సిద్ధమవుతున్నారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం లోని సుగాలి కాలనీలో మురుగునీరు వెళ్ళిందుకు ఎనిమిది సంవత్సరాల క్రితం ఒక టూమును ఏర్పాటు చేశారు. దీనితో సుమారు 50 కుటుంబాల వారికి దీర్ఘకాలక సమస్య పరిష్కారమైంది. అయితే అనుకోని విధంగా ఇటీవల స్థానిక జడ్పిటిసి తిరుపతిరావు అతని సోదరుడు ఆ తూమును పూడ్చివేశారు. దీంతో ఆ కుటుంబాలు వాడే మురుగునీరు రోడ్డుమీదికి వస్తోంది. రాబోయేది వర్షాకాలం కావడంతో సమస్య మరింత జఠిలంగా మారే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్యలు పరిష్కరించాల్సిన ప్రజాప్రతినిధులే ఇటువంటి ఘాటుకానికి పాల్పడడం బాధాకరమని స్థానికులు పేర్కొంటున్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టిడిపి నేత ఆంజనేయులు

**మృతదేహాన్ని అనాథ శవంలా వదిలివేశారన్న టిడిపి నేతలు**

కొత్తపేట కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి, అమలాపురం నియోజకవర్గం ఇన్చార్జి అయితా బత్తుల ఆనందరావు అన్నారు. అమలాపురం సమనస గ్రామానికి చెందిన టిడిపి నేత, మాజీ ఎంపిటిసి ఆంజనేయులు రాజమండ్రిలో జరిగిన మహానాడుకు వెళ్లి తిరిగి వస్తుండగా మందపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. దీంతో అతడి మృతదేహాన్ని కొత్తపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యంగా డెడ్ బాడీని అనాథ శవంలా వదిలేశారని టిడిపి నేతలు మండిపడ్డారు. కనీసం మృతదేహాన్ని ఫ్రీజర్ బాక్సో పెట్టకపోవడం శోచనీయమన్నారు. డెడ్ బాడీ నుంచి వచ్చిన రక్తం మంచం, నేలపైన పారిందన్నారు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మృతుడి కుటుంబాన్ని ఆదుకుంటాంరోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టిడిపి నేత, మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు కుటుంబాన్ని పార్టీ పరంగా ఆదుకుంటామని టిడిపి నేతలు రెడ్డి అనంత కుమారి, అయితాబత్తుల ఆనందరావు తెలిపారు. మృతి చెందిన విషయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్ళామన్నారు. పార్టీ నేతను కోల్పోవడంపై వారు విచారం వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## పాట్నా వేదికగా విపక్షాల భారీ మావేశం..!

న్యూఢిల్లీ మే 29 "ప్రతిపక్షాల ఐక్య కూటమి" ఏర్పాటుకు కసరత్తు ముమ్మరమవుతోంది. పాట్నా వేదకగా జనవరి 12న విపక్షాల భారీ సమావేశం జరుగనుంది. ఈ సమావేశంలో 2024 ఎన్నికల్లో అనుసరించాల్సిన ఉమ్మడి వ్యూహరచన జరుగనుంది. 18కి పైగా భావసారూప్యత కలిగిన పార్టీలు ఈ సమావేశంలో పాల్గొంటాయని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అయితే ఇది సన్నాహక సమావేశమని, విపక్ష పార్టీల ప్రధాన సమావేశం ఆ తరువాత జరుగుతుందని విపక్ష పార్టీకి చెందిన ఒక సీనియర్ నేత తెలిపారు.లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని సమర్థవంతంగా ఎదుర్కొనే విపక్ష పార్టీలతో 'ఐక్య కూటమి' ఏర్పాటు కోసం బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ కొద్ది నెలలుగా దేశవ్యాప్తంగా పర్యటిస్తున్నారు. విపక్ష పార్టీలు, నేతలను కలుసుకుంటున్నారు. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, రాహల్ గాంధీ, మమతాబెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్, అఖిలేష్ యాదవ్ సహా పలువురు విపక్ష పార్టీల ప్రముఖులను ఇప్పటికే ఆయన కలుసుకున్నారు. నితీష్ కుమార్ ప్రతిపాదించిన "వన్-ఆన్-వన్" వ్యూహానికి మమతా బెనర్జీ సైతం సుముఖత వ్యక్తం చేశారు. ఈ ఫార్ములా ప్రకారం ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్న రాష్ట్రాల్లో ఆ పార్టీలు బీజేపీతో నేరుగా తలబడతాయి. బీజేపీ-కాంగ్రెస్ ముఖాముఖీ తలపడే 200కు పైగా సీట్లలో కాంగ్రెస్‌ను ప్రాంతీయ పార్టీలు బలపరుస్తాయి.

## ఆకలి తీర్చడంలో ఆత్మసంతృప్తి ఉంటది

**-అన్నదాన ఆలోచన మహా గొప్పది**

**-సామాజిక సేవలో బాగస్వాములు కావాలే**

**-జిల్లా పరిషత్‌చై ర్మన్ పుట్ట మధూకర్**

మంథని ఆకలి తీర్చడంలో ఆత్మసంతృప్తి ఉంటుందని,అన్నదానం చేయాలని ఆలోచన రావడం మహ గొప్ప విషయమని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు.కొమురవెల్లిలో శ్రీ మల్లికార్జున స్వామి మున్నూరు కాపు నిత్య అన్నదాన సత్ర భవన నిర్మాణం కోసం ఈ నెల 31న చేపట్టే భూమిపూజ వాల్ పోస్టర్‌ను సోమవారం మంథనిలోని రాజగృహాలో మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుట్ట మధు మాట్లాడుతూ మున్నూరు కాపుల ఆధ్వర్యంలో నిత్య అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమని అన్నారు. ఎదుటి వారి ఆకలి తీర్చడంలోనే ఆత్మసంతృప్తి ఉంటుందని, తాము అన్నం పెట్టి ఆకలి తీర్చడంలో ముందుంటామని అన్నారు. కొమురవెల్లిలో మున్నురు కాపులు ఐక్యతతో గొప్పగా ఆలోచన చేసి నిత్య అన్నదాన సత్ర భవన నిర్మాణానికి పూనుకోవడం శుభపరిణామమన్నారు. మున్నూరు కాపులంటేనే అన్నం పెట్టేవారని మరోసారి రుజువు చేస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు సామాజిక సేవలోబాగస్వాములు కావాలని, సేవకు తమవంతు సహకారం ఎప్పుడు ఉంటుందన్నారు. మున్నూరు కాపు నిత్య అన్నదాన సత్ర భవన నిర్మాణ భూమిపూజ కార్యక్రమానికి మున్నూరు కాపు కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, రైతుబంధు అధ్యక్షులు ఆకుల కిరణ్, నీలం రమేష్, కొట్టే రమేష్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# నక్సల్బరి ఉద్యమమే నేటి పరిస్థితులకు ప్రత్యామ్నాయం

**మీడియా సమావేశంలో స్పష్టం చేసిన మూడు విప్లవ సంస్థలు**

హైదరాబాద్ మే 29 గత 56 సంవత్సరాలుగా ఎన్నో ఆటు పోటులను, నిత్య నిర్బంధాలను తట్టుకొని సాహసోపేతంగా ముందుకు సాగుతున్న విప్లవ వసంత మేఘ గర్జన నక్సల్బరీ ఉద్యమమే నేటి భారత రాజకీయ పరిస్థితులకు ప్రత్యాన్యాయం అన్ని సిపిఐ (ఎం.ఎల్) క్రాంతి జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్, సిపిఐ (ఎం.ఎల్) రాంచంద్రన్ అధికార ప్రతినిధి బుద్ద సత్యనారాయణ, సిపిఐ (ఎం.ఎల్) ప్రతిఘటన కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్ షావలి మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. హైదరాబాద్, హైదర్గూడ, ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశం లో వారు మాట్లాడుతూ 56 వసంతాలు పూర్తి చేసుకొన్న నక్సల్బరీ ఉద్యమానికి విప్లవ జేజేలు తెలియజేస్తూ మూడు విప్లవ సంస్థలకు చెందిన ప్రతినిధులు పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. నక్సల్బరీ ఉద్యమం, ప్రస్తుత భారతదేశ రాజకీయ పరిస్థితులను వివరించారు. భారత విప్లవోద్యమాన్ని నిర్మించుటకు ఎందరో కామ్రేడ్స్ తమ ప్రాణాలు సహితం దారపోశారని గుర్తుచేశారు. కామ్రేడ్స్/ చారుమజుందార్, చంద్రపుల్లారెడ్డి, రాంచంద్రన్, సత్యం, కైలాసం, నిర్మల, స్నేహలత, పి. రామనర్సయ్య, నీలం రామచంద్రయ్య.. జార్జ్, జంపాల, జానకిరాం రెడ్డి, నారాయణ, శాంత, అరుణ, జయ, సామా అంతిరెడ్డి, మధుసూదన్ రాజ్, వినోద్, చినబా బు లాంటి వందల వేలనుండి మెరికల్లాంటి నాయకులు, కార్యకర్తల త్యాగాలను నేటికి భారత విప్లవోద్య మం సజీవంగా నిలబెట్టుకొంటూ వస్తున్నదని తెలియజేశారు. చారిత్రక, ప్రాముఖ్యత కలిగిన నక్సల్బరీ ఉద్యమం నూతన ప్రజాస్వామిక విప్లవానికి ఇరుసుగా వ్యవసాయిక విప్లవోద్యమం విజయవంతం కోసం దున్నేవానికే భూమి దక్కాలనే నినాదానికి ప్రేరణ గా నిలిచిందని అన్నారు. భూమి, భుక్తి, విముక్తే లక్ష్యంగా మార్క్సిజం, లెనినిజం, మావో ఆలోచనా విధానం వెలుగులో దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో శ్రీకాకుళం, గోదావరిలోయ రైతాగ ప్రతిఘటన పోరాటాలు ఉవ్వెత్తున ఎగిస్తాయని అన్నారు. రోజు రోజుకు దళారి దోపిడీ పాలకవర్గాల పట్ల ప్రజలకు పెరుగుతున్న అసంతృప్తిని, కోపాగ్నిని ప్రజా ఉద్యమాలు, వర్గ పోరాటాలపై మరల్చకుండా కొన్ని కుహనా విప్లవ సంస్థలు పక్కదారి పట్టిస్తున్నాయని అన్నారు. కులం, మతం, ప్రాంతం లాంటి వేర్పాటువాద ఉద్య మాల ద్వారా ప్రజల మౌలిక సమస్యలను మరుగునపరిచి విష విద్వేషాలు పెంచి పోషిస్తున్నారని గుర్తుచేశారు. ఆనాడు సిపిఐ, సిపిఎం చేసిన ద్రోహావే నేడు కూడా పాలకవర్గాలు పక్కన చేరి, ప్రజల ప్రయోజనాలను, విప్లవోద్యమాలను తీవ్రంగా నష్ట వరుస్తున్నాయని ఎత్తిచూపారు. నేడు దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతోందని, మోదీ కాషాయ కూటమి ప్రజల సంపదను కొల్లగొడుతూ, ప్రభుత్వ ఆస్థులను కారుచౌకగా తమ అనునయులకు కట్టబెడుతున్నదని దుయ్యబట్టారు. గుప్పెడుమంది బడాబాబులు ప్రయోజనాల కోసం దేశాన్ని అప్పులమయంగా మార్చడమే కాకుండా అడవుల్లో ఉన్న ఖనిజం, నిధి నిక్షేపాలు, రంగురాళ్ళు లాంటివి లూటీ చేయడానికి, నేడు దండకారణ్యంలో మావోయిస్టులు అనే పేరుతో మిలటరీ, గ్రేహౌండ్స్, పోలీసు బలగాలు అదివాసీ ప్రజలపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఆదివాసి గూడెంలలో బేస్ క్యాంపులు ఏర్పాటు చేసి, ఆదివాసులను కాందిశీకులుగా మార్చారని ఆగ్రహించారు. పట్టణ ప్రజల పౌర, ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమిస్తున్న వారిని అర్బన్ నక్సలైట్లు పేరిట తప్పుడు కేసులు బనాయించి జైలుగోడల మధ్య బంధిస్తున్నారని. అన్నారు. మరోపక్క దళిత, ఆదివాసి, ముస్లిం, క్రిస్టియన్ ఇతర మైనారిటీ వర్గాలపై ఆర్ఎస్ఎస్, భజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ లాంటి మతోన్మాద సంస్థలు భౌతిక దాడులకు పాల్పడుతూ ప్రజలను తీవ్ర అభద్రతా భావానికి గురి చేస్తున్నాయని, ఇలాంటి ఆటవిక పాలనను తీవ్రంగా నిరసిస్తూ మోదీ కాషాయ కూటమిక్ వ్యతిరేకంగా అవకాశవాద, లొంగుబాటు: రాజకీయ బలంగా తిరస్కరిస్తూ ప్రజా ఉద్యమాలు, వర్గ పోరాటాలను నిర్మించాల్సిన అవసరన్ని వివరించారు. కలిసివచ్చే శక్తులు, సంస్థలు, వ్యక్తులతో కలిసి మనువాద ఫాసిజానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తుందని తెలియజేశారు. ఈ సమావేశంలో మల్లేపల్లి ప్రభాకర్, బుద్ద సత్యనారాయణ, షేక్షావలితో పాటు ఇవ్వ జంటనగరాల కన్వీనర్ ఐడిగే వెంకటేష్ అఖిళ భారత విప్లవ మహిళాసంఘం రెండు తెలుగు రాష్ట్రాల కన్వీనర్ సంపంగి పద్మ, ఎన్. చిట్టిబాబు పాల్గొన్నారు.

## వరంగల్ మామునూరు విమానాశ్రయం కొలిక్కి వచ్చేనా

**వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్ట్‌పై మంత్రికి వివరించినకలెక్టర్ ప్రావీణ్య**

వరంగల్ వరంగల్ మామునూరు విమానాశ్రయ ఏర్పాటులో స్థల సేకరణ యథాతథ స్థితిలోనే ఉంది. మంత్రి కేటీఆర్ దాదాపు ఏడాదిన్నర నుంచి రెండుసార్లు గ్రేటర్ వరంగల్‌లో పర్యటించారు. ఆయా సమయాల్లో సంబంధిత అధికారులకు విమానాశ్రయ స్థల సేకరణకు ఆదేశాలిచ్చారు. అయినప్పటికీ రైతుల నుంచి భూ సేకరణ విషయంలో అధికారులు ఇప్పటికీ కచ్చితమైన నిర్ణయం తీసుకోలేకపోయారు.భూమికి బదులు భూమి..ఎయిర్‌పోర్ట్ కోసం 737.02 ఎకరాలు ప్రస్తుతం ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాలో ఉంది. అయితే వరంగల్ విమానాశ్రయ అభివృద్ధికి ప్రతిపాదిత మాస్టర్ ప్లాన్ ప్రకారం ఫేస్?1 కింద 179.41 ఎకరాలు, ఫేస్?2 కింద 264.45 ఎకరాలు భూమి సేకరించి రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సి ఉంది. ఇప్పుడున్న మామునూరు ఎయిర్‌పోర్ట్ భూమికి అదనంగా 253 ఎకరాల భూమిని ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాకు కేటాయిస్తే, ఎ?320 తరహాలో అభివృద్ధి చేయడానికి వీలవుతుంది. దీనికనుగుణంగా ఆర్అండ్‌బీ ఇంజనీర్ ఇన్ చీఫ్ చేసిన గూగుల్ సర్వే ద్వారా వరంగల్ కోట మండలం నక్కలపల్లి, గాడెపల్లి, మామునూరు పరిధిలో అక్కడి రైతులకు చెందిన 249.33 ఎకరాల భూమి అందుబాటులో ఉందని నిర్ధారించారు.అయితే మామునూరు ఎయిర్‌పోర్ట్‌ను ఆనుకుని పీవీ నర్సింహారావు పశుసంవర్ధక విశ్వవిద్యాలయానికి సంబంధించిన భూములు 373.02 ఎకరాలున్నాయి. వీటిని వరంగల్ కోట రెవెన్యూ విభాగానికి అప్పగించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే.. భూనిర్వాసితులకు తిరిగి భూమి ఇచ్చేందుకు వీలుంటుందని రెవెన్యూ అధికారులు కలెక్టర్ ప్రావీణ్యకు నివేదిక ఇచ్చారు. నివేదికను పరిశీలించిన కలెక్టర్,మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును హనుమకొండలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిసి వివరించారు. ఇలా చేయడం ద్వారా మామునూరు విమానాశ్రయానికి భూసేకరణ సులువవుతుందని పేర్కొన్నారు. కాగా.. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత అధికారులతో చర్చిస్తామని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు.మీనమేషాలు..భూసేకరణ చట్టం కింద రైతుల నుంచి సేకరించే స్థలానికి పరిహారం ఇవ్వాలా? లేక భూమికి బదులు భూమి కేటాయించాలా? అనే దానిపై అధికారులు ఇన్నాళ్లూ మీనమేషాలు లెక్కిస్తూ వచ్చారు. చిన్న నగరాలను రాష్ట్ర రాజధానులు, దేశ రాజధానులతో కలిపేందుకు కేంద్రం 2016లో ఉడాన్ (ఉడో దేశ్‌కీ ఆమ్ నాగరిక్) పథకం కింద మామునూరు విమానాశ్రయాన్ని గతేడాది సెప్టెంబర్‌లో ఎంపిక చేశారు. ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్థలం ఇవ్వకపోవడంతో ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా పలుమార్లు గుర్తు చేసింది. దీనిపై సుధీర్ఘ కసరత్తు చేసిన కలెక్టర్ ప్రావీణ్య రెవెన్యూ అధికారుల సూచనలను పరిగణనలోకి తీసుకుని భూనిర్వాసితులకు భూమి ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నారు. దీన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా కసరత్తు చేస్తున్నారు. అక్కడ సానుకూలంగా నిర్ణయం వస్తే మామునూరు విమానాశ్రయ స్థల సేకరణ వేగిరం చేసే అవకాశన్నట్లు తెలుస్తోంది...

## బిజెపి మోడీ సర్కార్ పాలనకు 9 సంవత్సరాలు

**ప్రజా విశ్వాసం చూరగొన్న9 ఏళ్ల మోడీ పాలన...**

**ప్రజలకు మరింత చేరువైన బిజెపి....**

**సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ ఆలోచనతో మోడీ ప్రభుత్వ 9 ఏళ్ల ప్రయాణం...**

**రాష్ట్రంలో పెరిగిన బిజెపి గ్రాఫ్... ఓటింగ్ శాతం...**

**తెలంగాణలో బిజెపియే ప్రత్యామ్నాయం..!**

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర వ్యాఖ్యలు..**

కరీంనగర్ 2014 లో అధికారంలోకి వచ్చిన కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం 9 ఏళ్ల విజయవంతమైన పాలనను కొనసాగించిందని ,సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ ఆలోచనతో మోడీ ప్రభుత్వ 9 ఏళ్ల ప్రయాణం నేటి రోజుతో దిగ్విజయంగా పూర్తి చేసుకుందని , దేశ ప్రజలంతా మోడీ ప్రభుత్వ పనితీరుపై పూర్తి విశ్వాసం, నమ్మకంతో ఉన్నారని,బిజెపి ప్రజల మనసుగెలిచి మరింత చేరువైందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. సోమవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం 9 ఏళ్ల పాలన దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి జాతీయ నాయకత్వం ఈనెల 30 నుండి నెలరోజులపాటు మహా సంపర్క్ అభియాన్ పేరిట కార్యక్రమాలను చేపడుతుందని తెలిపారు. ఇందులో భాగంగా మోడీ ప్రభుత్వం ఇన్నేళ్లలో సాధించిన ప్రగతి ,అభివృద్ధి, విజయాలు, పథకాలు , వివిధ కార్యక్రమాల మధ్యకు తీసుకు వెళ్లే విధంగా కార్యచరణ చేపట్టిందన్నారు. ముఖ్యంగా ప్రజల జీవితాల్లో, దేశంలో గుణాత్మక మార్పులు తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం ఎన్నో కీలక , సంచలనాత్మక నిర్ణయాలను తీసుకుందన్నారు. 370 ఆర్టికల్ రద్దు, త్రిపుల్ తలాక్, అయోధ్య రామ మందిరం , వన్ నేషన్ వన్ రేషన్, నోట్ల రద్దు , స్వచ్ఛభారత్ , డిజిటల్ లావాదేవీలు , మేకిన్ ఇండియా , విదేశాంగ విధానం , ఆత్మ నిర్భర్ భారత్ , ఉచిత కరోనా వ్యాక్సిన్ లాంటి ఎన్నో సాహసోపేత నిర్ణయాలు మోడీ పాలనా తీరుకు అద్దం గా నిలుస్తాయన్నారు. నేడు భారతదేశాన్ని ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా మోడీ ప్రభుత్వం తీర్చిదిద్దిందన్నారు. దేశంలోని అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం అనేక పథకాలను తీసుకువచ్చిన ఘనత మోడీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ముఖ్యంగాప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా కరోనా వంటి విపత్కర పరిస్థితిలను దీటుగా ఎదుర్కొని , దేశవ్యాప్తంగా ఉచిత వ్యాక్సిన్, 80 కోట్ల ప్రజలకు మూడేళ్లుగా ఉచిత రేషన్ బియ్యం పంపిణీ చేయడం చారిత్రక విషయం అన్నారు. ఇలాంటి అనేక విషయాలతో 9 ఏళ్ల లో ప్రధాని మోడీ పాలన తీరుతో ప్రజలకు విశ్వాసం కలిగించి మరింత చేరువైందన్నారు. ప్రజల మనసులో ఉన్న మోదీ ప్రభుత్వాన్ని ఎదుర్కోవడానికి విపక్ష పార్టీలన్నీ ఏకమవుతున్నాయన్నారు . ఉచిత హామీలతో ప్రజలను ప్రలోభ పెట్టి ఓట్లు దండుకునే కార్యక్రమాలు చేపట్టిందని , అందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇటీవల జరిగిన కర్ణాటక ఎన్నికల్లో ఓట్లు రాబట్టుకోవడానికి చేసిన ఎత్తుగడలే ఇందుకు నిదర్శనంగా నిలుస్తాయన్నారు. దేశవ్యాప్తంగా లోగడ అనేక రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ బొక్క బోర్ల పడిందని , కేవలం కర్ణాటక గెలుపుతో ఏకంగా గ్రాఫ్ పెరిగిందని కాంగ్రెస్ సంబరపడిపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వానికి తామే ప్రత్యామ్నాయం అని , కర్ణాటక ఫలితాలే ఇక్కడ పునరావృతం అవుతాయని కాంగ్రెస్ నేతలు సోషల్ మీడియా, ఇతర ప్రచార మాధ్యమాల ద్వారా ఊదరగొడితే వచ్చే ప్రయోజనం ఏమీ లేదని ఆయన విమర్శించారు.

## డీకే శివకుమార్‌తో షర్మిల భేటీ..

**15 రోజుల్లో రెండోసారి**



బెంగళురు తెలంగాణ రాజకీయాల్లో వైఎస్ షర్మిల హాట్ టాపిక్‌గా మారింది. రాబోయే ఎన్నికల్లో షర్మిల పార్టీ ఎవరికి మద్దతు ఇస్తుందనేదానిపై జోరుగా చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో ఆమె మరోసారి కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తో భేటీ కావడం ఆసక్తి రేపుతోంది. సోమవారం షర్మిల డీకే శివకుమార్‌తో సమావేశం అయ్యారు. బెంగళురులో డీకేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కర్ణాటకలో పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి డీకే ఎంతో శ్రమించారని కష్టానికి తగిన ఫలితం దక్కిందని షర్మిల పుష్పగుచ్చం ఇచ్చి డీకేను అభినందించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌తో ఉన్న సాన్నిహిత్యాన్ని షర్మిలతో డీకే గుర్తు చేశారు. కాగా ఇటీవల డీకే పుట్టిన రోజు సందర్భంగా షర్మిల బెంగళూరుకు వెళ్లి శుభాకాంక్షలు చెప్పి వచ్చారు. అయితే 15 రోజుల్లో డీకేతో షర్మిల రెండు సార్లు భేటీ కావడం హాట్ టాపిక్ అవుతోంది.కాంగ్రెస్‌తో పొత్తు కోసమేనా?:డీకే శివకుమార్‌తో షర్మిల వరుస భేటీలు తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తిగా మారుతున్నాయి. వైఎస్సార్ టీపీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయబోతున్నారని అది సాధ్యం కాని పక్షంలో పొత్తు పెట్టుకుని కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తారనే ప్రచారం జోరుగా వినిపిస్తోంది. ఇదే సమయంలో ఏపీ కాంగ్రెస్ పగ్గాలు షర్మిలకు ఇచ్చే విషయంలో చర్చ జరుగుతోందనే టాక్ కూడా రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. కేసీఆర్, జగన్ లక్ష్యంగా షర్మిలను కాంగ్రెస్‌లోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఈ వ్యవహారాన్ని స్వయంగా ప్రియాంక గాంధీనే పరిశీలిస్తున్నారనే ఊహాగానాలు గత కొంత కాలంగా తెలుగు పాలిటిక్స్‌లో చక్కర్లు కొడుతున్నాయి. షర్మిల కాంగ్రెస్‌లోకి వచ్చే విషయాన్ని డీకే ద్వారా అధిష్టానం డీల్ చేస్తోందనే టాక్ ఉంది.ఈ క్రమంలోనే ఆమె వరుసగా కర్ణాటకకు వెళ్లి మరి శివకుమార్‌తో సమావేశం అవుతోందనే ప్రచారం గుప్పుమంటోది. అయితే వైఎస్సార్ టీపీని కాంగ్రెస్‌లో విలీనం చేయబోతున్నారనే ప్రచారంపై షర్మిల ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు. విలీనం చేసేందుకు తాను పార్టీ పెట్టలేదని చెప్పారు. కాగా షర్మిలకు బెంగళూరులో వ్యాపారాలు ఉన్నాయని ప్రస్తుతం అక్కడ కర్ణాటక ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గతం నుంచి తమ కుటుంబానికి డీకే కుటుంబానికి ఉన్న అనుబంధం కారణంగా ఆమె మర్యాదపూర్వకంగా కలుస్తోందనేది వైఎస్సార్ టీపీ వర్గాలు పైకి చెబుతున్నప్పటికీ షర్మిల తీరు సర్వత్ర ఉత్కంఠ రేపుతోంది. ఓ వైపు తెలంగాణ పీసీసీ రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పిస్తూనే కర్ణాటక పీసీసీ డీకే శివకుమార్‌ను మాత్రం షర్మిల ఆకాశానికెత్తడం అంతుచిక్కని వ్యవహారంగా మారుతోంది. దీంతో షర్మిల వరుస భేటీల వెనుక రాజకీయ మతలబు ఏంటీ అనేది చర్చనీయాంశంగా మారుతోంది.

## ఉచిత హెల్త్ క్యాంప్ లను సద్వినియోగం చేసుకోవాలి

**సీజనల్ వ్యాధులు ఐన జలుబు, దగ్గు, బిపి, షుగర్ ల పట్ల అవగాహన**

హైదరాబాద్ మే 29 గాజులరామారం పవన్ పుత్ర ఎంటర్ ప్రైస్ మేనేజింగ్ డైరెక్టర్ ఎ. వి రావు అధ్వర్యంలో గాజులరామారం లో ఉషా ముల్లపూడి సెంటర్ దగ్గర ఉచిత ఆరోగ్య శిబిరం ను నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ను పరిశీలించి ఈ లాంటి కార్యక్రమాలు ను భవిష్యత్తులో మరిన్ని చేపట్టాలని కోరారు. ఈ శిబిరం ను ఏర్పాటు చేసిన సిబ్బంది మొత్తానికి కృతజ్ఞతలు తెలియజేశారు. రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి మరియు రవి హీలియస్ హాస్పిటల్ ఎండి డా. విజయ్ భాస్కర్ గౌడ్ లు పాల్గొని రోగులకు మందులను పంపిణీ చేసి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. చైర్మన్ భీమ్ రెడ్డి మాట్లాడుతూ రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ ఈ హెల్త్ క్యాంప్ లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భవిష్యత్తు లో ఇలాంటి క్యాంప్ లను నిర్వహించి పేదలను ఆదుకుంటామని తెలియజేశారు.ఉచిత వైద్య శిబిరమును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని డా. విజయ్ భాస్కర్ తెలిపారు.

# వేసవిలో మీ వీపు మరియు భుజాలపై మొటిమలు క్రమం తప్పకుండా వస్తున్నాయా? ఇదే పరిష్కారం



వేసవిలో బయట మరియు భుజాలపై మొటిమలు చాలా సాధారణం. బయటి చర్మం గరుకుగా ఉంటుంది మరియు ఎక్కువ నూనెను ఉత్పత్తి చేసే సేబాషియస్ గ్రంథులను కలిగి ఉంటుంది. అవి ముఖంపై ఉండే ఇలాంటి గ్రంథుల కంటే పెద్దవి. వేసవిలో, ఈ గ్రంథులు చాలా చురుకుగా మారతాయి మరియు మొటిమలు కనిపిస్తాయి. దీనికి చికిత్స చేయడం తరచుగా సవాలుతో కూడుకున్న పని. మొటిమలు ఏ వయసులోనైనా శరీరంలోని ఏ భాగానైనా కనిపిస్తాయి. ఇది కొన్నిసార్లు చాలా ఆకర్షణీయం కాదు. కొన్ని సింపుల్ హోం రెమెడీస్‌తో మీరు ఈ మొటిమలను ఇంట్లోనే పోగొట్టుకోవచ్చు. ఎలాగో చూద్దాం.భుజాలు మరియు వీపుపై మొటిమలకు గల కారణాలుభుజాలు మరియు వీపుపై మొటిమలకు గల కారణాలు తీవ్రమైన చుండ్రు వల్ల ఛాతీ, వీపు, భుజాలపై మొటిమలు వస్తాయి. సింథటిక్ బట్టలు చర్మంపై చికాకు కలిగించి మొటిమలను కలిగిస్తాయి. వదులుగా కాటన్ దుస్తులను ఉపయోగించండి. కఠినమైన సబ్బులు కొన్నిసార్లు తలకు చికాకు కలిగిస్తాయి. హార్డ్ సబ్బులు అధిక పొడిని కలిగిస్తాయి, ఇది అధిక చమురు ఉత్పత్తికి దారితీస్తుంది మరియు తదుపరి రంధ్రాలు మరియు మొటిమలు మూసుకుపోతుంది. మొటిమలు జన్యుపరంగా కనిపించవచ్చు హార్మోన్ల మార్పుల వల్ల బయట మరియు భుజాలపై, ముఖ్యంగా యుక్తవయసులో మొటిమలు ఏర్పడతాయి. కొన్ని మందుల వల్ల మొటిమలు దుష్ప్రభావంగా అభివృద్ధి చెందుతాయి జిడ్డు చర్మం ఉన్నవారైతే మొటిమలు చాలా తేలికగా వస్తాయివేసవిలో మీ ముఖం కాంతివంతంగా మెరిసిపోవాలంటే ఎలాంటి ఫేస్ మాస్క్ ఉపయోగించాలో తెలుసా?వేసవిలో మీ ముఖం కాంతివంతంగా మెరిసిపోవాలంటే ఎలాంటి ఫేస్ మాస్క్ ఉపయోగించాలో తెలుసా?టీ ట్రీ ఆయిల్‌టీ ట్రీ ఆయిల్ చర్మ సంరక్షణ ప్రయోజనాలను అందించే ముఖ్యమైన నూనె. ఇది బ్యాక్టీరియాను నాశనం చేస్తుంది మరియు మొటిమలకు చికిత్స చేయడంలో సహాయపడుతుంది. టీ ట్రీ ఆయిల్‌ను ప్రభావిత ప్రాంతంలో అప్లై చేసి రాత్రంతా అలాగే ఉంచండి.ఈ మ్యాజిక్ కాంబినేషన్‌తో ఆరోగ్యవంతమైన ఛాయను పొందవచ్చని ఆయుర్వేదం చెబుతోంది..ఈ మ్యాజిక్ కాంబినేషన్‌తో ఆరోగ్యవంతమైన ఛాయను పొందవచ్చని ఆయుర్వేదం చెబుతోంది..కలబందకలబంద అన్ని రకాల చర్మ సంబంధిత సమస్యలకు అంతిమ పరిష్కారం. అలోవెరా జెల్‌ను నేరుగా మీ వీపు మరియు భుజాలపై అప్లై చేయవచ్చు. కలబందలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది మీ చర్మంపై అద్భుతాలు చేస్తుంది మరియు మీ చర్మానికి పోషణను అందిస్తుంది.స్కిన్ టోన్ పెంచాలనుకుంటున్నారా? అలాంటప్పుడు ప్రతి రాత్రి ఈ మాస్క్ వేసుకోండి...స్కిన్ టోన్ పెంచాలనుకుంటున్నారా? అలాంటప్పుడు ప్రతి రాత్రి ఈ మాస్క్ వేసుకోండి...నిమ్మకాయనిమ్మకాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది అద్భుతమైన యాంటీఆక్సిడెంట్. యాంటీఆక్సిడెంట్లు మరియు సిట్రిక్ యాసిడ్ యొక్క అధిక కంటెంట్ కారణంగా ఇది మొటిమలకు చికిత్స చేయడానికి ఒక అద్భుతమైన నివారణ. ఇది చర్మంలోని అదనపు నూనెను తొలగిస్తుంది మరియు మొటిమలకు కారణమయ్యే బ్యాక్టీరియాను నాశనం చేస్తుంది. కొన్ని చుక్కల నిమ్మరసం తీసుకుని వీపు, భుజాలపై 30 నిమిషాల పాటు అప్లై చేయాలి.కొబ్బరి నూనే మీరు వివిధ వ్యాధుల చికిత్సకు కొబ్బరి నూనెను కూడా ఉపయోగించవచ్చు. కొబ్బరి నూనెలో సహజ యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి, ఇది చర్మంపై మొటిమలను నయం చేయడానికి సహాయపడుతుంది. రోజూ తలస్నానానికి ముందు కొబ్బరి నూనెతో మీ వీపును మసాజ్ చేయండి.వెల్లుల్లి వెల్లుల్లిలో ఉండే అల్లిసిన్ అనే సమ్మేళనం యాంటీ బ్యాక్టీరియల్ మరియు యాంటీ ఫంగల్ లక్షణాలను కలిగి ఉంటుంది. మొటిమలకు కారణమయ్యే బ్యాక్టీరియాను చంపడానికి అల్లిసిన్ సహాయపడుతుంది. ఇది వాపును తగ్గించడంలో మరియు రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఈ ప్రయోజనాలు శరీరంలోని గొంతెలను తగ్గించడంలో సహాయపడతాయి. వెల్లుల్లిని చూర్ణం చేసి, కొంత రసాన్ని వేరు చేసి కాటన్ క్లాత్‌తో నేరుగా చర్మంపై అప్లై చేయండి. 30 నిమిషాల తర్వాత కడిగేయండి.గ్రీన్ టీ గ్రీన్ టీ కూడా వివిధ ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది మరియు మీ చర్మంపై మొటిమలకు చికిత్స చేయడంలో సహాయపడుతుంది. మొటిమలను వదిలించుకోవడానికి రోజుకు రెండుసార్లు గ్రీన్ టీ త్రాగాలి. గ్రీన్ టీలో కాటన్ క్లాత్‌ని ముంచి నేరుగా చర్మంపై అప్లై చేయడం వల్ల చర్మంపై ఉండే మొటిమలు పోతాయి.పసుపు పసుపు చర్మంపై మొటిమలను తొలగించడానికి పురాతన నివారణ. ఇది చాలా కాలంగా ఉపయోగించబడింది. పసుపులోని కర్కుమిన్ మొటిమలకు చికిత్స చేయడంలో సహాయపడే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ మరియు యాంటీమైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉంది. ఒక టేబుల్ స్పూన్ పసుపు పొడిని నీళ్లలో కలిపి చిక్కటి పేస్ట్ లా చేయాలి. దీన్ని చర్మంపై 20 నిమిషాల పాటు అప్లై చేసి తర్వాత కడిగేయాలి.ఆపిల్ సైడర్ వెనిగర్ యాపిల్ సైడర్ వెనిగర్ యాంటీ సెప్టిక్ మరియు యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంటుంది. మొటిమలకు చికిత్స చేయడానికి మీరు యాపిల్ సైడర్ వెనిగర్‌ను శరీరంలో ఎక్కడైనా ఉపయోగించవచ్చు, అయితే ఇది చాలా బలమైన పదార్ధం కాబట్టి నీటిలో కరిగించబడుతుంది. నీటితో కలపండి, బాగా షేక్ చేసి స్పిరిట్ బాటిల్‌కి మార్చండి. బయట మరియు భుజాలపై చల్లుకోండి. ఇది శుభ్రం చేయవలసిన అవసరం లేదు. కానీ ఘాటైన వాసన కలిగి ఉండడంతో పడుకునే ముందు స్ప్రే చేసి మరుసటి రోజు ఉదయం కడిగేస్తే మంచిది.చర్మంపై మొటిమలను వదిలించుకోవడానికి ఇతర మార్గాలు

# జీర్ణ సమస్యలు ఉన్నవారు ఈ ఆహారాలకు దూరంగా ఉండండి

చాలా మందికి అప్పుడప్పుడు కడుపునొప్పి ఉంటుంది. కొన్ని సాధారణ లక్షణాలు అజీర్ణం, అతిగా తినడం, మలబద్ధకం, పొత్తికడుపు పైభాగంలో మంట మరియు విరేచనాలు. పొట్టలోని లైనింగ్‌లోని శ్లేష్మ కణాలు చికాకుగా లేదా మంటగా మారడాన్ని స్టొమక్ అప్‌సెట్ అంటారు. రోజుకు రెండు లేదా మూడు సార్లు హెవీ మీల్స్ తినడానికి బదులు, కడుపు నొప్పిని నివారించడానికి మీరు రోజుకు నాలుగు లేదా ఐదు చిన్న భోజనం తినడానికి ప్రయత్నించాలి.స్పైసీ ఫుడ్స్, టొమాటోలు మరియు నారింజ వంటి అధిక యాసిడ్ ఆహారాలు మరియు కడుపు నొప్పిని కలిగించే ఆహారాన్ని కూడా పరిమితం చేయండి. మీరు మీ జీర్ణ సమస్యలను పరిష్కరించుకోవాలనుకుంటే, మీరు తీసుకోవలసిన మొదటి అడుగు సరైన ఆహారాన్ని ఎంచుకోవడం. జీర్ణం కావడం కష్టంగా ఉండే ఈ క్రింది ఆహారాలకు దూరంగా ఉండండి.వేయించిన ఆహారాలువేయించిన ఆహారాలు అనేక విధాలుగా శరీరానికి హాని కలిగిస్తాయి. ఇది శరీర బరువును పెంచడమే కాకుండా, జీర్ణం కావడం కూడా కష్టమవుతుంది. అవి శరీరానికి జీర్ణం కావడం కష్టం కాబట్టి, అవి జీర్ణం కాకుండా పేగుల ద్వారా వెళ్లి విరేచనాలు లేదా మంటను కలిగిస్తాయి. మీరు అజీర్ణం కలిగి ఉంటే, మీ గౌట్ యొక్క ఆరోగ్యాన్ని పునరుద్ధరించడానికి తక్కువ కొవ్వు, వేయించని ఆహారాలు తినండి. ఐస్ క్రీమ్ మరియు ఫ్రెంచ్ ఫ్రైస్ కూడా జీర్ణ సమస్యలతో బాధపడేవారిని కలవరపరిచే ఆహారాలు.మీరు చాలా బొద్దుగా ఉన్నారా? ఐతే ఈ ప్రొటీన్ వెజిటేరియన్ ఫుడ్ తినండి... బరువు తగ్గుతారు!మీరు చాలా బొద్దుగా ఉన్నారా? ఐతే ఈ ప్రొటీన్ వెజిటేరియన్ ఫుడ్ తినండి... బరువు తగ్గుతారు!ప్రాసెస్ చేసిన ఆహారంప్రాసెస్ చేసిన ఆహారాలు మన ఆరోగ్యానికి హాని కలిగించే వాటిలో ఒకటి. ఇవి పోషకాలు లేనివి మరియు అవాంఛిత సంకలనాలు మరియు సంరక్షణకారుల ఉనికితో ప్రేగులను చికాకు పెట్టవచ్చు. వాటిలో కొన్ని లాక్టోస్ కలిగి ఉండవచ్చు, ఇది మీ జీర్ణ సమస్యలను పెంచుతుంది. ఈ ఆహారాలు ఊబకాయంతో పాటు టైప్ 2 డయాబెటిస్ మరియు గుండె సమస్యల ప్రమాదాన్ని పెంచుతాయి. ఇవి గ్యాస్, డయేరియా మరియు మలబద్ధకానికి కూడా కారణమవుతాయి.మీ శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయి తగ్గించి, మీ గుండెపోటును నివారించగల నిపుణుల సలహాలు ఇక్కడ ఉన్నాయి..!మీ శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయి తగ్గించి, మీ గుండెపోటును నివారించగల నిపుణుల సలహాలు ఇక్కడ ఉన్నాయి..!కారంగా ఉండే ఆహారం జీర్ణవ్యవస్థను ఉత్తేజపరిచేందుకు మసాలా దినుసులు ఆహారంలో చేర్చబడతాయి. కానీ కొంతమందికి, వారు సుగంధ ద్రవ్యాలకు అధిక సున్నితత్వం కారణంగా ప్రతికూల ప్రభావాన్ని కలిగి ఉంటారు. చాలా మంది మసాలా దినుసులు ఎక్కువగా తీసుకున్నప్పుడు గ్యాస్, డయేరియా, గుండెల్లో మంట, యాసిడ్ రిఫ్లక్స్ మరియు కడుపు నొప్పిని అనుభవిస్తారు. రాత్రిపూట స్పైసీ ఫుడ్స్‌కు దూరంగా ఉండండి.ఈ సమస్యలు ఉన్నవారు మామిడి పండు తినకండి...తింటే పెను ప్రమాదం...ఈ సమస్యలు ఉన్నవారు మామిడి పండు తినకండి...తింటే పెను ప్రమాదం...కృత్రిమ స్వీటెనర్లు కృత్రిమ స్వీటెనర్లు సార్బిటాల్ కడుపు చికాకుకు కారణం. ఇది యాపిల్స్, రేగు మరియు పీచెస్ వంటి కొన్ని పండ్లలో సహజంగా కనిపిస్తుంది. సార్బిటాల్ మీలో గ్యాస్, డయేరియా మరియు డయేరియాకు కారణమవుతుంది. కృత్రిమ తీపి పదార్థాలు శరీరంలో మంటను పెంచుతాయి మరియు అనేక ఇతర ఆరోగ్య సమస్యలను కలిగిస్తాయి.మద్యంఆల్కహాల్ మీ కడుపు మరియు కాలేయానికి చెడ్డది. ఇది శరీరానికి విషపూరితమైనది మరియు సిర్రోసిస్ మరియు ఆహార వ్యసనం వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. ఆల్కహాల్ తీసుకోవడం వల్ల గుండెల్లో మంట మరియు యాసిడ్ రిఫ్లక్స్ వస్తుంది. అధిక మోతాదులో ఇది కడుపు యొక్క లైనింగ్ వాపు, మలబద్ధకం మరియు విరేచనాలకు కారణమవుతుంది. ఆల్కహాల్ శరీరంలోని కొవ్వు జీవక్రియను కూడా నెమ్మదిస్తుంది.కాఫీ అధిక కెఫిన్ మీ జీర్ణవ్యవస్థను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. ఇది జీర్ణశయాంతర ప్రేగు యొక్క చలనశీలతను పెంచుతుంది మరియు ఆహారం ప్రేగులలో కూర్చునే సమయాన్ని తగ్గిస్తుంది. ఇది అతిసారం మరియు పేద పోషణకు కారణమవుతుంది. ఇది మూత్రవిసర్జన కాబట్టి, ఇది నిర్జలీకరణానికి కారణమవుతుంది మరియు మలబద్ధకానికి దారితీస్తుంది. అదనంగా, కెఫీన్ కడుపులో యాసిడ్ ఉత్పత్తిని పెంచుతుంది. కడుపు సమస్యలు ఉన్న వ్యక్తి కోకో కోలా, చాక్లెట్ మరియు టీలకి దూరంగా ఉండాలి. మీ కాఫీ వినియోగాన్ని పరిమితం చేయండి మరియు ఖాళీ కడుపుతో తాగవద్దు.పాల ఉత్పత్తులు పాలు మరియు పాల ఉత్పత్తులు జీర్ణం కావడం కష్టం. పాల ఉత్పత్తులలో ఉండే చక్కెర రకం లాక్టోస్ ఉండటం దీనికి కారణం. మీరు అలాంటి ఆహారాన్ని జీర్ణించుకోలేనప్పుడు, మీరు గ్యాస్, డయేరియా మరియు కొన్ని సందర్భాల్లో వికారం అనుభవించవచ్చు. పాల ఉత్పత్తులను ఎక్కువగా తినడం వల్ల విరేచనాలు వస్తాయి. ఈ సందర్భంలో, మీరు పెరుగు మరియు హార్డ్ జున్ను తినవచ్చు, ఎందుకంటే ఇందులో లాక్టోస్ ఉండదు.ఆమ్ల ఆహారాలుటమోటా సాస్ మరియు నారింజ వంటి సిట్రస్ పండ్లు, అలాగే తీపి నిమ్మకాయలు మరియు నిమ్మకాయలు వంటి ఆహారాలు ఆమ్ల లక్షణాలను కలిగి ఉంటాయి.




# కొకనట్ టీ గురించి ఎప్పుడైనా విన్నారా? దాని ప్రయోజనాలు మరియు ఎలా తయారు చేయాలో తెలుసా?



కొబ్బరికాయ తినడం వల్ల కలిగే ప్రయోజనాలు, మంచినీళ్లు తాగడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ఎప్పుడైనా విన్నారా? అలాగే మీరు ఇప్పటివరకు ఎన్ని రకాల టీల గురించి విన్నారు. అయితే కొబ్బరి టీ గురించి విన్నారా? అవును, మీరు కొబ్బరితో టీ చేయవచ్చు. ఈ కొబ్బరి టీ తాగడానికి చాలా రుచిగా ఉంటుంది. కొబ్బరి టీ అనేది గ్రీన్ లేదా బ్లాక్ టీలో కొబ్బరి మరియు పాలను కలిపి తయారు చేసిన కెఫిన్ కలిగిన పానీయం. ఈ రకమైన టీని ఉష్ణమండల ప్రజలు ఎక్కువగా తీసుకుంటారు. ఎందుకంటే ఉష్ణమండల ప్రాంతాలలో కొబ్బరికాయ సులభంగా దొరుకుతుంది. కొబ్బరి టీ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు మరియు దానిని ఎలా తయారు చేయాలో ఇప్పుడు చూద్దాం. కొబ్బరిలో పోషకాలు కొబ్బరిలో సంతృప్త కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. అదనంగా, ఇందులో లారిక్ యాసిడ్, విటమిన్ సి, మెగ్నీషియం, ఐరన్, పొటాషియం మరియు ఫైబర్ అధికంగా ఉంటాయి. ఈ పోషకాలన్నీ మంచి శారీరక ఆరోగ్యానికి అవసరం. మీరు చాలా బొద్దుగా ఉన్నారా? ఐతే ఈ ప్రొటీన్ వెజిటేరియన్ ఫుడ్ తినండి... బరువు తగ్గుతారు! చర్మానికి మంచిది కొబ్బరి సహజంగా చర్మానికి మంచి రక్షణను అందిస్తుంది. ఎందుకంటే ఇందులో హెల్తీ ఫ్యాట్స్ మరియు యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. అందుకే కొబ్బరిని ఏ రూపంలో తీసుకున్నా అందులోని పోషకాలు శరీరానికి అందుతాయి. మీకు మధుమేహం ఉందా? ఐతే ఈ పండ్లని నిర్భయంగా తినొచ్చు..! రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది గ్రీన్ టీతో చేసిన కొబ్బరి టీ తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఎందుకంటే కొబ్బరిలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. కాబట్టి కొబ్బరి టీ మీ రోగనిరోధక శక్తిని పెంచడంలో గొప్పగా సహాయపడుతుంది. మీ శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయి తగ్గించి, మీ గుండెపోటును నివారించగల నిపుణుల సలహాలు ఇక్కడ ఉన్నాయి..! బరువు తగ్గడంలో సహాయపడుతుంది మీరు బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నట్లయితే, కొబ్బరి టీ తాగండి. ఎందుకంటే ఈ టీ శరీరం యొక్క జీవక్రియను ప్రోత్సహిస్తుంది మరియు కొవ్వు తగ్గింపు ప్రక్రియను వేగవంతం చేస్తుంది. గుండెకు మంచిది కొబ్బరిలో మంచి కొవ్వులు మరియు లారిక్ యాసిడ్ ఎక్కువగా ఉంటుంది. ఇది అధిక రక్తపోటు మరియు కరోనరీ హార్ట్ డిసీజ్ నుండి రక్షించడంలో సహాయపడుతుంది. కాబట్టి కొబ్బరికాయను అలాగే తిన్నా, దానితో టీ తయారు చేసి తాగినా గుండె జబ్బుల ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చు. కొబ్బరి టీ ఎలా తయారు చేయాలి? × కొబ్బరి టీ చేయడానికి, ముందుగా ఒక పాత్రలో 4 కప్పుల నీరు పోసి మరిగించాలి. × తర్వాత 3 బ్యాగుల గ్రీన్ టీ వేయాలి. × తర్వాత 1/2 కప్పు కొబ్బరి పాలు మరియు 2 టేబుల్ స్పూన్ల క్రీమ్ వేసి, గ్రీన్ టీ బ్యాగ్స్ తొలగించడానికి బాగా కలపాలి. × కావలసిన వారు, ఈ టీతో ఒక టీస్పూన్ నగదును జోడించవచ్చు. కొబ్బరి టీ వల్ల కొన్ని దుష్ప్రభావాలు ఒక వ్యక్తి కొబ్బరి టీని ఎక్కువగా తాగితే, అది జీర్ణక్రియ సమస్యలను కలిగిస్తుందని ఒక అధ్యయనంలో తేలింది. ఇది కాకుండా, గర్భిణీ స్త్రీలు లేదా తల్లిపాలు ఇచ్చే మహిళలు ఎక్కువగా కొబ్బరి టీ తాగడం మానుకోవాలి.

# మీరు చాలా బొద్దుగా ఉన్నారా? ఐతే ఈ ప్రొటీన్ వెజిటేరియన్ ఫుడ్ తినండి... బరువు తగ్గుతారు!

మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ఆరోగ్యకరమైన ఆహారం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. మీరు ఆరోగ్యకరమైన మార్గంలో బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్నట్లయితే, శుభ్రమైన మరియు పోషకమైన ఆహారాన్ని తినడం చాలా ముఖ్యం. అయినప్పటికీ, శాకాహారులకు, వారి ఆహారంలో ప్రొటీన్ లేకపోవడం చాలా సాధారణ ఆందోళన. ప్రొటీన్ ఒక ముఖ్యమైన పోషకం. ఇది శక్తిని అందించడంలో సహాయపడుతుంది మరియు కణాలను సరిచేయడానికి మరియు కొత్త వాటిని తయారు చేయడానికి శరీరానికి సహాయపడుతుంది. ఇది సంతృప్తిని పెంచడానికి మరియు ఆహార కోరికలను నివారించడానికి సహాయపడుతుంది. శాకాహారులు వివిధ రకాల మాంసాలు, పౌల్ట్రీ మరియు చేపల నుండి ప్రొటీన్ యొక్క అధిక వనరులను పొందగలిగినప్పటికీ, శాకాహారులు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలను కనుగొనడం కష్టంగా ఉండవచ్చు. ఈ ఆర్టికల్‌లో మీరు ప్రొటీన్‌తో కూడిన కొన్ని మొక్కల ఆధారిత ఆహార వనరుల గురించి తెలుసుకోవచ్చు. పాలకూర బచ్చలికూర మరియు బ్రోకలీ వంటి ఆకుపచ్చ కూరగాయలు ప్రొటీన్ యొక్క ఆరోగ్యకరమైన మూలాలు. 1 కప్పు పాలకూరను వండేటప్పుడు, అందులో 6 గ్రాముల ప్రొటీన్ ఉంటుందని చెబుతారు. ఇందులో విటమిన్ ఎ, సి, కె, ఐరన్, ఫోలేట్ మరియు పొటాషియం కూడా పుష్కలంగా ఉన్నాయి. ముఖ్యంగా, ఇది ఫైబర్ కు అద్భుతమైన మూలం. ఇది మీ జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి మాత్రమే కాకుండా బరువు తగ్గడానికి కూడా మంచిది. కోకనట్ టీ గురించి ఎప్పుడైనా విన్నారా? దాని ప్రయోజనాలు మరియు ఎలా తయారు చేయాలో తెలుసా? బ్రోకలీ ఒక కప్పు బ్రోకలీ వండినప్పుడు అందులో 5 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది. అదనంగా, ఇందులో ఫైబర్, కాల్షియం, ఐరన్, సెలీనియం, విటమిన్ సి మరియు విటమిన్ కె పుష్కలంగా ఉన్నాయి. ఇది గుండె ఆరోగ్యానికి మంచిది మరియు క్యాన్సర్ రక్షణ సమ్మేళనాలను కలిగి ఉంటుంది. బ్రోకలీ కంటి ఆరోగ్యానికి మంచిది. ఇది హార్మోన్ల సమతుల్యతకు మద్దతు ఇస్తుంది మరియు రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇస్తుంది. ఆతిణవబబితిలవ ఖతీనీఎశ్రీవఎబ: జీర్ణ సమస్యలు ఉన్నవారు ఈ ఆహారాలకు దూరంగా ఉండండి బాదం బాదం పప్పులు బరువు తగ్గడానికి సహాయపడే చిరుతిండి. 1/4 కప్పు బాదంపప్పులో 7 గ్రాముల ప్రొటీన్లు ఉంటాయని చెబుతున్నారు. ఇందులో ప్రొటీన్లు అధికంగా ఉండటమే కాకుండా యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. ఇది ఫ్రీ-రాడికల్-ప్రేరిత ఆక్సీకరణ ఒత్తిడి నుండి శరీరాన్ని రక్షించడంలో సహాయపడుతుంది. మీకు మధుమేహం ఉందా? ఐతే ఈ పండ్లని నిర్భయంగా తినొచ్చు..! పప్పు అన్ని రకాల కాయధాన్యాలు (ఆకుపచ్చ) - ఆకుపచ్చ లేదా ఎరుపు - ప్రొటీన్లో సమృద్ధిగా ఉంటాయి. 1/2 కప్పు వండిన పప్పులో 8.84 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది. ఇది అద్భుతమైన శాఖాహార ఆహారాన్ని తయారు చేస్తుంది మరియు అన్నం లేదా రొట్టెతో తినవచ్చు. క్వినోవా క్వినోవా గ్లూటెన్ రహిత ధాన్యాలు. వీటిలో ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. ఒక కప్పు వండిన క్వినోవాలో 8 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది. అదనంగా, ఇది ఇనుము, ఫైబర్, మెగ్నీషియం మరియు మాంగనీస్‌తో సహా ఇతర పోషకాలతో లోడ్ చేయబడింది. శెనగలు చెన్నా అని కూడా పిలువబడే చిక్‌పీస్, బరువు తగ్గాలనుకునే ఎవరికైనా చాలా మంచిది. ఇది ప్రొటీన్‌లో సమృద్ధిగా ఉండటమే కాకుండా, ఇది కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు, ఫైబర్, ఫోలేట్, ఐరన్, పొటాషియం, మాంగనీస్ మరియు ఫాస్పరస్ యొక్క అద్భుతమైన మూలం. వండిన చిక్‌పీస్‌లో 1/2 కప్పు సర్వింగ్‌కు 1.25 గ్రాములు ఉంటాయి.



# ఇంగ్లండ్‌లో ఉన్నపుడు ఇలా! అదే ఇండియాలో అయితే! కోహ్లి ఫొటో వైరల్!



ఐపీఎల్-2023లో అదరగొట్టాడు టీమిండియా బ్యాటర్ విరాట్ కోహ్లి.సృష్టించాడు. అయితే, వ్యక్తిగతంగా కోహ్లి అద్భుత ప్రదర్శన కనబరిచినప్పటికీ జట్టు కనీసం ప్లే ఆఫ్స్ కూడా చేరకపోవడం అభిమానులను నిరాశకు గురిచేసింది.ఇదిలా ఉంటే.. గుజరాత్ టైటాన్స్ చేతిలో ఓటమి అనంతరం టోర్నీ నుంచి ఆర్సీబీ నిష్క్రమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ 2021-23కి సిద్ధమయ్యే పనిలో పడ్డాడు విరాట్ కోహ్లి. ఈ క్రమంలో ఇప్పటికే ఇంగ్లండ్‌కు చేరుకున్నాడు.చిల్ అవుతున్న కోహ్లికాగా ఇంగ్లండ్ వేదికగా టీమిండియా-ఆస్ట్రేలియా మధ్య డబ్ల్యూటీసీ ఫైనల్ జరుగనున్న విషయం తెలిసిందే. జూన్ 7న ఈ ప్రతిష్టాత్మక టెస్టు మ్యాచ్ మొదలుకానుంది. మ్యాచ్ ఆరంభానికి ఇంకా వారం రోజుల కంటే ఎక్కువే సమయం ఉన్న నేపథ్యంలో కాస్త చిల్ అవుతున్నాడు కోహ్లి.'ఇంగ్లండ్‌లో ఉన్నపుడు ఇలా ఉంటుంది' అంటూ కాఫీని ఆస్వాదిస్తున్న ఫొటోను తాజాగా షేర్ చేశాడు. టీమిండియా ప్రాక్టీసు జెర్సీలో ఉన్న కోహ్లి షేర్ చేసిన ఈ ఫొటో నెట్టింట వైరల్‌గా మారింది. కాగా ఇటీవల ఓ ఇంటర్వ్యూలో విరాట్ కోహ్లి మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.నాకు గుర్తే లేదు"ఎవరైనా నాకొక 12 గంటల ఫ్రీ టైమ్ ఇస్తే.. నేనైతే రోడ్ల మీద నడిచేందుకు ప్రాధాన్యం ఇస్తా. నాకు నచ్చిన షాప్‌నకు వెళ్లి.. నచ్చిన ఫుడ్ కొనుక్కుని తింటాను. కానీ ఇక్కడ(ఇండియాలో) అలా కుదరదు. చివరగా ఇండియాలో రోడ్ల మీద ఎప్పుడు నడిచానో గుర్తే లేదు" అని కోహ్లి వ్యాఖ్యానించాడు.కాగా విరాట్‌కు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అతడు కనిపిస్తే చాలు చుట్టుముట్టేసి ప్రేమతో ఉక్కిరిబిక్కిరి చేస్తారు ఫ్యాన్స్. కాబట్టి కోహ్లి సాధారణ ప్రజల్లా రోడ్ల మీద తిరిగే పరిస్థితి ఉండదు. అందుకే ఇంగ్లండ్‌లో ఇలా తనకు నచ్చిన విధంగా ప్రకృతిని ఆస్వాదిస్తున్నాడు కోహ్లి.మెగా ఫైట్‌లో రాణించాలి!ఇక ఐపీఎల్-2023లో 14 మ్యాచ్‌లలో కలిపి 639 పరుగులు సాధించాడు కోహ్లి. ఇందులో రెండు వరుస శతకాలు ఉండటం విశేషం. డబ్ల్యూటీసీ ఫైనల్లోనూ ఇదే ఫామ్‌ను కొనసాగించాలని అతడి ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. ఇక ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్‌లో 75 సెంచరీలు పూర్తి చేసుకున్న కోహ్లి.. ఆస్ట్రేలియాతో జరుగనున్న ఈ మెగా ఫైట్‌లో అద్భుత ప్రదర్శన కనబరచాలని కోరుకుంటున్నారు.కాగా ఐపీఎల్-2023 ముగించుకున్న విరాట్ కోహ్లి సహా శార్దూల్ ఠాకూర్, ఉమేశ్ యాదవ్ తదితరులు ఇప్పటికే అండన్ చేరుకుని ప్రాక్టీస్ మొదలుపెట్టారు. ఇక టీమిండియా సారథి రోహిత్ శర్మతో పాటు యువ ఓపెనర్ యశస్వి జైశ్వాల్(స్టాండ్ బై) ఆదివారం ఇంగ్లండ్‌కు పయనమయ్యారు.

# రోహిత్ శర్మతో కలిసి లండన్‌కు యశస్వి.. తిలక్ వర్మ రియాక్షన్.. వైరల్



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, ముంబై యువ బ్యాటర్ యశస్వి జైశ్వాల్ లండన్‌కు పయనమయ్యారు. వీరిద్దరు ఆదివారం సాయంత్రం యూకే బయల్దేరారు.ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్-2023 నేపథ్యంలో ఈ ముంబైకర్లు ఇంగ్లండ్ విమానం ఎక్కేశారు. కాగా ప్రఖ్యాత ఓవల్ వేదికగా టీమిండియా- ఆస్ట్రేలియా మధ్య డబ్ల్యూటీసీ ఫైనల్ జరుగనున్న విషయం తెలిసిందే.జూన్ 7న మొదలుకానున్న ఈ మెగా ఫైట్ కోసం ఇప్పటికే విరాట్ కోహ్లి, శార్దూల్ ఠాకూర్, ఉమేశ్ యాదవ్ సహా పలువురు టీమిండియా ఆటగాళ్లు ఇంగ్లండ్‌కు చేరుకున్నారు. మరోవైపు.. డబ్ల్యూటీసీ ఫైనల్‌కు ఎంపికైన జట్టులో ఉన్న అజింక్య రహానే, శుబ్‌మన్ గిల్, మహ్మద్ షమీ తదితరులు ఐపీఎల్-2023 ఫైనల్ ముగిసిన తర్వాత బయల్దేరనున్నారు.ఇదిలా ఉంటే.. డబ్ల్యూటీసీ ఫైనల్ జట్టుకు స్టాండ్‌బై ఎంపికైన రుతురాజ్ గైక్వాడ్ తప్పుకోవడంతో.. అతడి స్థానంలో రాజస్తాన్ రాయల్స్ సంచలన ఓపెనర్ యశస్వికి ఛాన్స్ వచ్చింది. ఇంతవరకు టీమిండియా తరఫున అరంగేట్రం చేయని 21 ఏళ్ల యశస్వి మెగా ఫైట్ నేపథ్యంలో సెలక్టర్ల పిలుపు అందుకున్నాడు.ఈ క్రమంలో రోహిత్ శర్మతో కలిసి లండన్‌కు బయల్దేరాడు. ఇందుకు సంబంధించిన ఫొటోలను యశస్వి జైశ్వాల్ తన సోషల్ మీడియా అకౌంట్లలో షేర్ చేశాడు. "వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్ కోసం ఇంగ్లండ్‌కు పయనం. అది కూడా వన్ అండ్ ఓన్లీ రోహిత్ శర్మతో" అంటూ క్యా????ప్షన్ జతచేశాడు.ఇక యశస్వి పోస్టుకు స్పందించిన హైదరాబాదీ బ్యాటర్ తిలక్ వర్మ.. "చాలా సంతోషంగా ఉంది జస్సూ" అంటూ ఆనందం వ్యక్తం చేశాడు. రాజస్తాన్ రాయల్స్‌లో యశస్వి సహచర ఆటగాడు, ఇంగ్లండ్ మాజీ సారథి జో రూట్ సైతం యశ్‌కు గుడ్ లక్ చెప్పాడు. రోహిత్‌తో యశస్వి కలిసి ఉన్న ఫొటో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది.ఇదిలా ఉంటే.. ఐపీఎల్-2023లో లెఫ్టాండ్ బ్యాటర్ యశస్వి 14 మ్యాచ్‌లు ఆడి 625 పరుగులు సాధించాడు. ఓ శతకం నమోదు చేశాడు. ఇక డబ్ల్యూటీసీ ఫైనల్ స్టాండ్ బైగా ఎంపికైన సూర్యకుమార్ యాదవ్, కేఎల్ రాహుల్ స్థానంలో జట్టులోకి వచ్చిన ఇషాన్ కిషన్ కూడా లండన్‌కు బయల్దేరినట్లు సమాచారం. కాగా ప్రతిష్టాత్మక డబ్ల్యూటీసీ ఫైనల్‌కు ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా సహా రిషభ్ పంత్, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్ తదితరులు గాయాల కారణంగా దూరమైన విషయం తెలిసిందే.

# ఐపీఎల్ ఫైనల్.. స్టేడియం వద్ద వాతావారణం ఎలా ఉందంటే?



భారీ వర్షం కారణంగా ఆదివారం(మే28) జరగాల్సిన ఫైనల్ రిజర్వ్‌డే సోమవారంకు వాయిదా పడిన విషయం విధితవే. ఈ టైటిల్ పోరులో అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్, చెన్నైసూపర్ కింగ్స్ జట్లు తలపడనున్నాయి.అయితే రిజర్వ్‌డే రోజు సోమవారం కూడా వర్షం కురిసే అవకాశం ఉండడంతో.. కనీసం ఈ రోజునైనా మ్యాచ్ జరగుతుందా లేదా అన్న ఆందోళన అభిమానులలో నెలకొంది. కాగా ప్రస్తుతం మ్యాచ్ జరగున్న అహ్మదాబాద్‌లో ప్రస్తుత వాతావారణం ఎలా ఉందో తెలుసుకుందాం.ప్రస్తుతం అహ్మదాబాద్‌లో ఎండ బాగా కాస్తోంది. పొడివాతావరణం ఉంది. ఉదయం నుంచి ఎటువంటి వర్షం కురవలేదు. అహ్మదాబాద్‌లో ప్రస్తుతం ఉష్ణోగ్రత 35డిగ్రీలగా ఉంది. అక్కడ వాతావరణంకు సంబంధించిన ఫోటోలను అభిమానులు సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. అయితే ప్రస్తుతం వాతావరణం బాగా ఉన్నప్పటికీ సాయంత్రంకు ఎలా మారుతుందో వేచి చూడాలి.ఇక ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం సాయంత్రం 7:30 గంటలకు ప్రారంభం కానుంది. అయితే సోమవారం నాడు వర్షం కురిసే అవకాశం 40 శాతం మాత్రమే మాత్రమే ఉన్నట్లు అక్కడ వాతావరణ శాఖ వెల్లడించింది. కాబట్టి మ్యాచ్ జరిగే అవకాశాలు ఎక్కువగా కన్పిస్తున్నాయి.

# మళ్లీ అదే రోజు గెలవాలని రాసి పెట్టి ఉందేమో.. వరుణుడు కూడా సహకరించాడు..!



గుజరాత్-చెన్నై జట్ల మధ్య జరగాల్సిన ఐపీఎల్-2023 ఫైనల్ మ్యాచ్ వర్షం కారణంగా రిజర్వ్ డే (మే 29)కు వాయిదా పడిన విషయం తెలిసిందే. యాదృచ్ఛికమో ఏమో తెలీదు కానీ, సరిగ్గా ఇదే రోజే గతేడాది ఐపీఎల్ (2022) ఫైనల్ మ్యాచ్ జరిగింది.రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన నాటి మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ గెలుపొంది, అరంగేట్రం సీజన్‌లోనే టైటిల్ నెగ్గింది.వరుణుడి ఆటంకం కారణంగా (షెడ్యూల్ ప్రకారం ఐపీఎల్ 2023 ఫైనల్ మే 28న జరగాల్సి ఉంది) సరిగ్గా ఏడాది తర్వాత మళ్లీ అదే రోజు టైటిల్ గెలిచే అవకాశం గుజరాత్‌కు వచ్చింది. రిజర్వ్ డేకు కూడా వర్షం ముప్పు పొంచి ఉండటంతో ఈసారి కూడా గుజరాత్‌కే టైటిల్ గెలిచే అవకాశాలు అధికంగా ఉన్నాయి. మళ్లీ అదే రోజు (మే 29) టైటిల్ గెలవాలని వారికి రాసి పెట్టిందో ఏమో, అన్నీ వారికి అనుకూలంగా జరుగుతున్నాయి. మరోవైపు మ్యాచ్ పూర్తిగా జరిగినా లేక అరకొరగా సాధ్యపడినా గుజరాత్‌కే గెలిచే అవకాశాలు అధికంగా ఉన్నాయంటూ గుజరాత్ అభిమానులు ప్రచారం చేసుకుంటున్నారు.చెన్నైతో పోలిస్తే తమ జట్టు అన్ని విభాగాల్లో పటిష్టంగా ఉందని, శుభ్‌మన్ గిల్ భీకర ఫామ్ కొనసాగిస్తాడని.. లీగ్ టాప్-3 వికెట్‌టేకర్లు షమీ, రషీద్, మోహిత్ మరోసారి సత్తా చాటుతారని వారు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు గత రికార్డులు, లక్ కూడా తమకే అనుకూలంగా ఉన్నాయంటూ గొప్పలు చెప్పుకుంటున్నారు. మరి గుజరాత్ అభిమానులు ప్రచారం చేసుకున్నట్లుగా హార్ధిక్ సేన గెలుస్తుందో, లేక మెజారిటీ శాతం అభిమానుల కోరిక ప్రకారం సీఎస్‌కే టైటిల్ గెలుస్తుందో వేచి చూడాలి. కాగా, నిబంధనల ప్రకారం రిజర్వ్ డే రోజు కూడా వర్షం కారణంగా మ్యాచ్ నిర్వహణ సాధ్యం కాకపోతే, లీగ్ దశలో అత్యధిక పాయింట్లు సాధించిన జట్టునే (గుజరాత్) విజేతగా ప్రకటిస్తారు.

# థాయ్‌లాండ్‌పై ఘన విజయం.. సెమీస్‌లో అడుగుపెట్టిన భారత్



న్యూఢిల్లీ: హాకీ మెన్స్ జూనియర్ ఆసియా కప్‌లో భారత జట్టు ఓటమి అన్నదే లేకుండా విజయాలతో దూసుకుపోతున్నది. ఇప్పటికే ఈ టోర్నీలో చైనీస్ తైపీ, జపాన్ జట్లను భారత్ ఓడించింది. పాకిస్థాన్‌తో మ్యాచ్‌ను 1-1 గోల్స్‌తో డ్రా చేసుకుంది. ఇక ఇప్పుడు పూల్-ఎలో భాగంగా జరిగిన ఆఖరి మ్యాచ్‌లో థాయ్‌లాండ్ జట్టును చిత్తు చేసింది. ఏకంగా 17-0 గోల్స్ తేడాతో ఘన విజయం సాధించింది.థాయ్‌లాండ్‌తో మ్యాచ్‌లో భారత ఆటగాడు అంగద్ బీర్ సింగ్ అత్యధికంగా నాలుగు గోల్స్ సాధించాడు. భారత జట్టు కెప్టెన్ ఉత్తమ్ సింగ్ రెండు గోల్స్ చేశాడు. కాగా, గత మెన్స్ జూనియర్ ఆసియా కప్‌లో టైటిల్ నెగ్గిన భారత జట్టు ఈసారి డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలో దిగింది. పాకిస్థాన్, జపాన్, చైనీస్ తైపీ, థాయ్‌లాండ్ జట్లతో కలిపి పూల్-ఎలో తలపడింది.


## ఐపీఎల్‌లో చరిత్ర సృష్టించిన ధోని.. ఇప్పటివరకు ఎవరికీ సాధ్యం కాలేదు

ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్ చరిత్రలో 250 మ్యాచ్‌లు ఆడిన ఏకైక ఆటగాడిగా ధోని రికార్డులకెక్కాడు.ఐపీఎల్-2023లో భాగంగా గుజరాత్ టైటాన్స్‌తో జరగుతున్న ఫైనల్ మ్యాచ్ ఆడేందుకు బరిలోకి దిగిన ధోని.. ఈ ఘనతను తన పేరిట లిఖించుకున్నాడు.పీఎల్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్ల జాబితాలో ధోని తర్వాత ముంబై కెప్టెన్ రోహిత్ శర్మ (243), ఆర్సీబీ వికెట్‌కీపర్ దినేశ్ కార్తీక్ (242), ఆర్సీబీ విరాట్ కోహ్లి (237), సీఎస్‌కే రవీంద్ర జడేజా (225), పంజాబ్ సారధి శిఖర్ ధవన్ (217), సీఎస్‌కే మాజీ ప్లేయర్లు సురేశ్ రైనా (205), రాబిన్ ఉతప్ప (205), అంబటి రాయుడు (203), రాజస్థాన్ ఆల్‌రౌండర్ రవిచంద్రన్ అశ్విన్ (197) వరుసగా 2 నుంచి 10 స్థానాల్లో ఉన్నారు.ఇక ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ధోని తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. క్వాలిఫియర్-1 ఆడిన జట్టుతోనే సీఎస్‌కే తుదిపోరులో కూడా బరిలోకి దిగింది. మరోవైపు గుజరాత్ టైటాన్స్ కూడా ఎటువంటి తమ జట్టులో ఎటువంటి మార్పులు చేయలేదు.

# ధోని సేనకు శుభ సూచకం

వర్షం ?కారణంగా గుజరాత్, చెన్నై జట్ల మధ్య నిన్న జరగాల్సిన ఐపీఎల్-2023 ఫైనల్ మ్యాచ్ రిజర్వ్ డే అపడిన నేపథ్యంలో ఓ ఆసక్తికర విషయం తెరపైకి వచ్చింది.ఇది ఓ రకంగా ధోని సేనకు శుభ సూచకమని చెప్పాలి. గడిచిన 15 ఐపీఎల్ సీజన్లలో 12 సీజన్ల ఫైనల్ మ్యాచ్‌లు ఆదివారం రోజున జరిగాయి. ప్రస్తుత సీజన్ ఫైనల్ మ్యాచ్ కూడా ఆదివారానికే షెడ్యూల్ అయినప్పటికీ వర్షం వల్ల అది సోమవారానికి వాయిదా పడింది.నాన్ సండే రోజు జరిగిన మూడు ఫైనల్స్‌లో రెండు సీఎస్‌కే (2011 ఆర్సీబీతో శనివారం, 2021 కేకేఆర్‌తో శుక్రవారం), ఒకటి ముంబై (2020, డీసీతో మంగళవారం) గెలిచాయి. మూడింట రెండు ఫైనల్స్ సీఎస్‌కే గెలవడంతో ఆ జట్టు అభిమానులు నాన్ సండే (సోమవారం) రోజు ఐపీఎల్-2023 ఫైనల్స్ జరగడాన్ని శుభ సూచకంగా భావిస్తున్నారు. తమ కొరకే వరుణుడు ఆదివారం మ్యాచ్ జరగకుండా చేశాడని ఫీలవుతున్నారు.సెంటిమెంట్లు బలంగా ఫాలో అయ్యే సీఎస్‌కే అభిమానులకు ఈ ఈక్వేషన్ అదనపు మనో ధైర్యాన్ని ఇస్తుంది. ఈ సీజన్‌లో సీఎస్‌కే తప్పక టైటిల్ గెలుస్తుందని వారు పూర్తి విశ్వాసంతో ఉన్నారు. ఏది జరిగినా తమ మంచి కోసమేనని, ఈసారి ఎలాగైనా ధోని సారధ్యంలో సీఎస్‌కే టైటిల్ గెలవాలని వారు ఆకాంక్షిస్తున్నారు. ఇక, సండే, నాన్ సండే సెంటిమెంట్‌ను పెడితే.. వాస్తవానికి ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌లు ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ ఫాలోవర్స్ కోసం సెలవు దినమైన ఆదివారం రోజు నిర్వహిస్తారు.షెడ్యూల్ కుదరక, అనివార్య కారణాల వల్ల ఐపీఎల్ ఫైనల్స్ నాన్ సండే రోజు నిర్వహించాల్సి వచ్చిందే తప్ప, దీని వెనుక ఎలాంటి మతలబు లేదు. ఏది ఏమైనా ఎవరి సెంటిమెంట్లు వారికి ఉంటాయి కాబట్టి వాటిని గౌరవించాల్సి ఉంది.






# ప్రభాస్.. యూవీని ఎందుకు వదిలేసాడు?



పాన్ ఇండియా నెంబర్ వన్ స్టార్ గా తనకంటూ ఒక స్టార్ ఇమేజ్ ను సంపాదించుకున్న ప్రభాస్ ఎలాంటి సినిమా స్టార్ట్ చేసిన కూడా భారీ స్థాయిలోనే అంచనాలను క్రియేట్ చేసుకుంటూ వెళుతున్నాడు. ప్రస్తుతం అతను లైన్ లో పెట్టినన్ని అతిపెద్ద సినిమాలను ఏ హీరో కూడా సెట్ చేయడం లేదు అని చెప్పాలి. అందరి కంటే ఎక్కువ స్థాయిలో మార్కెట్ క్రియేట్ చేసుకుంటూ వెళుతున్న ప్రభాస్ రాబోయే రోజుల్లో మరిన్ని సర్ ప్రైజ్ లు ఇవ్వబోతున్నట్లు అర్థమవుతుంది.అయితే మిర్చి సినిమా నుంచి యూవీ క్రియేషన్స్ ను తన ప్రతి సినిమాల్లో కూడా ఏదో ఒక విధంగా ఇన్వాల్వ్ చేస్తున్న ప్రభాస్ ఇప్పుడు మాత్రం స్నేహితులను కాస్త పక్కన పెడుతున్నట్లుగా అనిపిస్తుంది. ఆదిపురుష్ సినిమా ఏపీ నైజాం రెండు హక్కులను కూడా ఇంతకుముందు జుఎ క్రియేషన్స్ దక్కించుకున్నట్లుగా ఒక టాక్ వచ్చింది. దాదాపు 100 కోట్లకు డీల్ సెట్ అయినట్లు కథనాలు వెలువడ్డాయి.అయితే ఇప్పుడు వారిని తప్పించి ప్రభాస్ పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ వారికి తెలుగు రాష్ట్రాల హక్కులను ఇచ్చాడని తెలుస్తోంది. దాదాపు 170 కోట్ల రేంజ్ లోనే ఆ హక్కులు అమ్ముడైనట్లుగా టాక్.ఇక ప్రస్తుతం ప్రభాస్ వారి ప్రొడక్షన్ లోనే మారుతి సినిమా చేస్తున్నాడు. అయితే స్పిరిట్ సినిమా విషయంలో కూడా ప్రభాస్ యూవీ ని పక్కన పెట్టినట్లు తెలుస్తోంది.సందీప్ రెడ్డి దర్శకత్వంలో ప్రభాస్ స్పిరిట్ సినిమాను ఈ ఏడాది చివర్లో మొదలు పెట్టనున్నాడు. అయితే ఈ సినిమాను టీ సిరీస్ తో పాటు యూవీ క్రియేషన్స్ కూడా కలిసి నిర్మించాలని అనుకుంది. అయితే ఇప్పుడు ప్రభాస్ జుఎ క్రియేషన్స్ ను ఇక్కడ కూడా తప్పించేసి పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ కి మరో అవకాశం ఇస్తున్నాడు.వారి కాంబినేషన్ బాగా సెట్ అయినట్లు అనిపించడంతో ప్రభాస్ ఈ విధమైన నిర్ణయం తీసుకున్నాడు. ప్రస్తుతం అయితే యూవి క్రియేషన్స్ ప్రభాస్ కాంబినేషన్లో సినిమా లేదని అనిపిస్తోంది. మరి రాబోయే రోజుల్లో ప్రభాస్ స్నేహితుల కోసం ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడో చూడాలి. ఇక ప్రభాస్ లైన్ లో వైజయంతి ప్రొడక్షన్ లో ప్రాజెక్ట్ ఐ పాన్ వరల్డ్ మూవీగా రానుంది.

# మేమ్ ఫేమస్.. 3 రోజుల్లోనే అన్ని కోట్లు




తెలుగులో కొంత కాలంగా యూత్ఫుల్ కామెడీ ఎంటర్టైనర్లు పెద్దగా రావడం లేదు. దీంతో ఇలాంటి చిత్రాల కోసం ప్రేక్షకులు వేయి కళ్లతో వేచి చూస్తున్నారు. ఇలాంటి తరుణంలోనే తాజాగా ఆడియెన్స్ ముందుకు వచ్చిన క్రేజీ మూవీనే 'మేమ్ ఫేమస్'. సుమంత్ ప్రభాస్ స్వీయ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం మే 26వ తేదీన ఎంతో గ్రాండ్గా విడుదల అయింది.తెలంగాణలోని పల్లెటూరి బ్యాగ్రౌండ్తో రూపొందిన 'మేమ్ ఫేమస్' మూవీ విడుదలకు ముందే భారీ స్థాయిలో అంచనాలను ఏర్పరచుకుంది. అందుకు అనుగుణంగానే దీనికి ప్రీమియర్ షోల నుంచే మంచి టాక్ వచ్చింది. దీంతో మొదటి రోజే ఈ సినిమా రూ. 1.10 కోట్లు గ్రాస్ను వసూలు చేసి సత్తా చాటుకుంది. ఆ తర్వాత కూడా ఇదే ఊపును కొనసాగించిందనే చెప్పుకోవాలి.మొదటి రోజే మంచి వసూళ్లను రాబట్టిన సుమంత్ ప్రభాస్ 'మేమ్ ఫేమస్' మూవీ.. రెండు మూడు రోజుల్లోనూ ఎవరూ ఊహించని విధంగా హోల్డ్ చేసింది. ఫలితంగా శని ఆదివారాల్లోనూ అద్భుతమైన కలెక్షన్లను వసూలు చేసింది. ఇలా ఈ సినిమా మూడు రోజుల్లోనే ఏకంగా రూ. 3.10 కోట్లు గ్రాస్ను రాబట్టి సత్తా చాటుకుంది. దీనిపై చిత్ర యూనిట్ ఫుల్ ఖుషీగా ఉందనే చెప్పాలి.క్రేజీ కాన్సెప్టుతో వచ్చిన 'మేమ్ ఫేమస్' మూవీకి వీకెండ్లో అత్యధిక వసూళ్లు దక్కాయి. ఇదే విధంగా వీక్ డేస్లో కూడా ఈ సినిమా ప్రేక్షకులను థియేటర్లకు రప్పించే ఛాన్స్ ఉందని చిత్ర యూనిట్ ఆశాభావంతో ఉంది.ఇదే కంటిన్యూ అయితే ఈ చిత్రం మరో రెండు రోజుల్లోనే బ్రేక్ ఈవెన్ టార్గెట్ను కూడా చేరుకుని క్లీన్ హిట్గా నిలుస్తుందని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.ఇదిలా ఉండగా.. సుమంత్ ప్రభాస్ స్వీయ దర్శకత్వంలో రూపొందిన 'మేమ్ ఫేమస్' మూవీలో మణి ఏగుర్ల మౌర్య చౌదరి సార్య సిరి రాసి అంజి తదితరులు కీలక పాత్రలను పోషించారు. ఈ సినిమాను చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ బ్యానర్పై అనురాగ్ రెడ్డి శరత్ చంద్రు మనోహరన్లు నిర్మించారు. దీనికి కల్యాణ్ మాణిక్ సంగీతం ఇచ్చారు.

# సూపర్ హీరోల స్టోరీతో సినిమా తీస్తా.. ప్రశాంత్ వర్మ



టాలీవుడ్ మోస్ట్ టాలెంటెడ్ డైరెక్టర్లలో ప్రశాంత్ వర్మ ఒకరు. ఆయన ఒక్కో సినిమాకి మరో సినిమాకు సంబంధం ఉండదు. చాలా డిఫరెంట్ కాన్సెప్ట్ తో సినిమాలు చేసి అందరినీ ఆకట్టుకుంటూ ఉంటాడు. మొదట యూట్యూబ్ లో వెబ్ సిరీస్ లు చేసే ఆయన అ! సినిమాతో దర్శకుడిగా మారాడు. ఆ సినిమా తీసిన విధానం అందరినీ ఆకట్టుకుంది. ఈ డైరెక్టర్ లో ఏదో మ్యాటర్ ఉంది అనే విషయం అర్థమైంది.ఆ తర్వాత రాజశేఖర్ తో కల్కి చేసి బ్లాక్ బస్టర్ కొట్టాడు తేజ సజ్జ లాంటి కుర్రాడితో జాంబిరెడ్డి చేసి.. తెలుగులో ఇప్పటి వరకు ఎవరూ చేయని కొత్త కోణాన్ని పరిచయం చేశాడు. ఇప్పుడు తాజాగా మళ్లీ తేజ సజ్జతో హనుమాన్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అయ్యాడు.ఈరోజు డైరెక్టర్ ప్రశాంత్ వర్మ పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆయన తన కొత్త సినిమా హను-మాన్ కి సంబంధించిన పలు విషయాలను పంచుకున్నాడు. ఈ మూవీ కోసం ప్రేక్షకులు ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్నారు.నిజానికి ప్రభాస్ ఆదిపురుష్ కోసం ఈ మూవీ విడుదల వాయిదా వేయడం విశేషం. అయితే ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించి వీఎఫ్ఎక్స్ పనులు జరుగుతున్నాయని అది పూర్తవ్వగానే మూవీ రిలీజ్ డేట్ ప్రకటిస్తామని ఆయన చెప్పారు.గతంలోనూ మీ టీజర్ విడుదల చేశారు. ఆ టీజర్ ని మంచి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. టీజర్ తో అంచనాలు భారీగా పెరగడంతో సినిమా విషయంలో మరింత ఎక్కువ జాగ్రత్తలు తీసుకున్నామని ప్రశాంత్ వర్మ చెప్పారు. త్వరలోనే ట్రైరల్ విడుదల చేస్తామని అది కూడా కచ్చితంగా ఆకట్టుకుంటందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.నిజానికి సినిమా మొత్తం అయిపోయిన తర్వాత ఏదో మిస్ అయిన ఫీలింగ్ అనిపించిందని అందుకే దాని కోసం సినిమాలో మరో పాత్రను చేర్చినట్లు చెప్పారు. ఆ కొత్త క్యారెక్టర్ ని పెట్టిన తర్వాత సినిమా 200శాతం పూర్తైన ఫీలింగ్ వచ్చిందని చెప్పారు.ఇక ఈ హనుమాన్ సినిమా పూర్తిగా హనుమంతుడి కథ కాదని ఆయన చెప్పారు. హనుమంతుడి ఒక కీలక ఘట్టాన్ని మాత్రమే తీసుకున్నామని చెప్పారు. ఒక అండర్ డాగ్ లార్డ్ హనుమాన్ శక్తులను పొందుతాడు వాటిని అతను ఎలా ఉపయోగించుకున్నాడనే విధంగా కథ సాగుతుందని ఆయన చెప్పారు.ఇక తాను భవిష్యత్తులో 8 సూపర్ హీరోలతో సినిమా తీయాలని అనుకుంటున్నట్లు ఆయన చెప్పారు. దాని కోసం పనిచేస్తున్నట్లు ఆయన చెప్పారు. హాలీవుడ్ స్టైల్ లో ఇవి ఉంటాయని ఆయన చెప్పారు.



# ప్రభాస్ - మారుతి.. మరో ప్లాన్ రెడీ!



ప్రభాస్ మారుతీ దర్శకత్వంలో ఒక హారర్ మూవీ చేస్తున్న విషయం తెలిసిందే. వరుసగా ప్లాన్ ఇండియా సినిమాలను లైన్లో పెట్టిన ప్రభాస్ ఈ సినిమాను మాత్రం చాలా సైలెంట్ గా చప్పుడు కాకుండానే ఫినిష్ చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాడు. ప్రభాస్ సినిమా అంటేనే ప్రతి చిన్న అప్డేట్ కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యే విధంగా చిత్ర నిర్మాతలు దర్శకులు ప్రయత్నాలు చేస్తూ ఉంటారు.కానీ మారుతీతో చేస్తున్న సినిమా విషయంలో మాత్రం అంతా గోప్యంగా జరుగుతోంది. ఎక్కడా కూడా అధికారికంగా ఇప్పటివరకు ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్ గానే అలాగే ఇతర క్యాస్ట్ డీటెయిల్స్ కానీ విడుదల చేయలేదు. అసలు ఈ సినిమాను మొదలు పెట్టినప్పుడు కొన్ని సీన్స్ చూసిన తర్వాత ప్రభాస్ సినిమాను ఫినిష్ చేయాలా లేదా అని అనుకున్నాడు.మారుతి మీద నమ్మకం ఉన్నప్పటికీ కూడా ప్రస్తుతం మార్కెట్లో అతనిపై వస్తున్న నెగిటివ్ కామెంట్స్ కారణంగా ప్రభాస్ ఓ అడుగు వెనక్కి వేయాలని అనుకున్నాడు. కానీ కొంత వర్క్ చూసిన తర్వాత సినిమాను పూర్తి చేయవచ్చు అని నమ్మకం కలిగింది. దీంతో వీలైనంత తొందరగా మారుతి సినిమాను ఫినిష్ చేయాలని అనుకుంటున్నాడు.ఈ సినిమాకు రాజా డీలక్స్ అనే టైటిల్ కూడా పరిశీలనలో ఉంది. ఇక లేటెస్ట్ అప్డేట్ విషయానికి వస్తే.. థమన్ ను మ్యూజిక్ డైరెక్టర్ గా సెలెక్ట్ చేసే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇక ఇప్పటికే కొన్ని కీలకమైన సన్నివేశాలను పూర్తి చేసుకున్న ప్రభాస్ మరొక ఇంపార్టెంట్ షెడ్యూల్ను జూన్ మొదటి వారంలో స్టార్ట్ చేయాలని అనుకుంటున్నారు.ఆ షెడ్యూల్లో మాళవిక మోహన్ కూడా పాల్గొనే అవకాశం ఉంది. ఇక మరి కొంతమంది సీనియర్ ఆర్టిస్టులతో ఒక ఫ్యామిలీ డ్రామాకు సంబంధించిన సీన్స్ ను మారుతి షూట్ చేయబోతున్నాడట. అంచనాలకు తగ్గట్టుగా ఈ సినిమాను తెరపైకి తీసుకురాబోతున్నట్లు తెలుస్తోంది. ఇక సినిమాను 2024 సమ్మర్లో ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చే అవకాశం ఉన్నట్లు టాక్ అయితే వినిపిస్తోంది.

# థమన్కు బన్నీ 'బ్లాస్టింగ్' పంచ్

తెలుగు సినీ ఇండస్ట్రీలో సుదీర్ఘ కాలంగా టాప్ మ్యూజిక్ డైరెక్టర్గా వెలుగొందుతూ.. వరుస పెట్టి సినిమాల మీద సినిమాలు చేస్తూ వెళ్తోన్నాడు సెన్సేషనల్ కంపోజర్ ఎస్ థమన్. ఏకకాలంలో పదుల సంఖ్యలో మూవీలను చేస్తోన్న అతడు.. చిన్న చిత్రాల నుంచి భారీ బడ్జెట్ ప్రాజెక్టుల వరకూ దేన్నీ వదిలి పెట్టడం లేదు. దీంతో అతడు అస్సలు తీరిక లేకుండా బిజీగా గడుపుతోన్నాడు.ఒకపక్క వరుసగా ఎన్నో చిత్రాలకు మ్యూజిక్ కంపోజ్ చేస్తోన్న అతడు.. ఆహా ఓటీటీలో ప్రసారం అవుతోన్న 'తెలుగు ఇండియన్ ఐడల్' అనే సింగింగ్ షోకు జడ్జ్గా కూడా వ్యవహరిస్తున్నాడు. ప్రస్తుతం ఈ షో రెండో సీజన్ను జరుపుకుంటోంది. ఇందులో థమన్ తనదైన జడ్జ్మెంట్ పంచ్లు ప్రాసలు సెటైర్లతో అక్కడున్న సింగర్లను తోటి న్యాయ నిర్ణేతలను షాకయ్యేలా చేస్తోన్నాడు.'తెలుగు ఇండియన్ ఐడల్' రెండో సీజన్ గ్రాండ్ ఫినాలే ఎపిసోడ్కు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ గెస్టుగా వచ్చాడు. 'పుష్ప' మూవీలోని ఏ బిడ్డా ఇది నా అడ్డా అనే పాటతో అతడు అదిరిపోయే ఎంట్రీని ఇచ్చాడు. ఆ తర్వాత కూడా తనదైన శైలిలో అందరినీ అలరించాడు. ఇక ఇందులో కంటెస్టెంట్లు అందరూ బన్నీ పాటలే ఆలపించగా.. వాళ్లకు అతడు కొన్ని గిఫ్టులు కూడా ఇచ్చాడు.'తెలుగు ఇండియన్ ఐడల్' ఫినాలే ఎపిసోడ్లో భాగంగా థమన్ 'రేసుగుర్రం' సినిమాలోని పాటకు డ్యాన్స్ చేశాడు. దీని తర్వాత అల్లు అర్జున్ మాట్లాడుతూ.. 'నువ్వు నా పుష్ప సినిమాకు ఎలాగో మ్యూజిక్ చేయడం లేదు కాబట్టి.. కనీసం కొరియోగ్రాఫర్గా అయినా చెయ్' అని సరదాగా అన్నాడు.

దీంతో థమన్ 'త్వరలోనే నీతో మరోసారి పని చేస్తాను బ్రదర్' అని అన్నాడు.అక్కడితో ఆగని థమన్ 'నీ సినిమాలకు వర్క్ చేస్తోన్న సమయంలోనే కొన్ని కీబోర్డులు కూడా విరిగిపోయాయి' అని అన్నాడు. దీంతో బన్నీ ఏమాత్రం తడబడకుండా 'వేరే సినిమాలకు డ్రమ్ములు చిరగ్గొడుతున్నావంట' అంటూ పంచ్ వేశాడు.

## శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థానం నందు బండ పరుపుకు భూమి పూజ.





కౌతాళం మే 29 విభారె న్యూస్.మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండల పరిధిలోని ఉరుకుందలో వెలసిన శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థానం లో నూతనముగా రు.1,28,00,000 లు బండ పరుపు వేయుటకు శంకుస్థాపన, భూమి పూజ నిర్వహించారు. సోమవారం ఆలయ అధికారిని వాణి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. స్వామి వారి దేవస్థానం లో నూతన గ్రానైట్ బండ పరుపు పనులకు వేద పండితులు వేదమంత్రాలు పటిస్తుండగా ఎమ్మెల్యే శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాగరాజు గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు, వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన అడిషనల్ ఎస్పీ అడ్మిన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన టి. సర్కార్.

**- జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ను మర్యాదపూర్వకంగా కలిసిన అడిషనల్ ఎస్పీ.**



కర్నూలు మే 29 విభారె న్యూస్.జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నూతన అడిషనల్ ఎస్పీ అడ్మిన్ గా టి. సర్కార్ బాధ్యతలు చేపట్టారు.బాధ్యతలు చేపట్టిన నూతన అడిషనల్ ఎస్పీ జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.నూతన అడిషనల్ ఎస్పీ అడ్మిన్ టి. సర్కార్ గురించి ...స్వస్థలం అనంతపురం జిల్లా, కదిరి టౌన్.ఈయన 1989 లో ఎస్ ఐ హోదాలో పోలీస్ శాఖలో చేరారు.ఆళ్ళగడ్డ లో ప్రోబేషనరీ ఎస్సై గా,బేతం చేర్లలో ఎస్సైగా పని చేశారు.11 సంవత్సరాలు హైదరాబాదులో పని చేశారు.2002 లో సీఐగా పదోన్నతి పొందారు.సిఐ గా మదనపల్లె రూరల్, మదనపల్లె అర్బన్, మొలకలచెరువు, తిరుపతి ట్రాన్స్ కో లో పనిచేశారు.2011 లో డీఎస్పీగా పదోన్నతి పొందారు. డీఎస్పీగా పిటిసి తిరుపతి, ఒక సంవత్సరం ఫారిన్ సర్వీస్,14 వ బెటాలియన్ లో పనిచేశారు.2020లో అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొందారు.అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొందిన తర్వాత ట్రాఫిక్ డిసిపి గా విజయవాడలో పని చేశారు.అక్కడి నుండి బదిలీ పై కర్నూలు జిల్లా కు వచ్చారు.బాధ్యతలు చేపట్టిన అడిషనల్ ఎస్పీ ని డిపిఓ ఎఓ సురేష్ బాబు, డిపిఓ కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు.

## కొత్త జిల్లాలో ఇప్పటికే నలుగురు పీడీలు మార్పు

**---నంద్యాల జిల్లా ఐసిడియస్ కార్యాలయంలో ఏం జరుగుతుందో**

నంద్యాల మా ప్రతినిధి మే 29 విభారె న్యూస్ :- నంద్యాల జిల్లా ఐసిడియస్ కార్యాలయం లో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి. కొత్త జిల్లాలో ఇప్పటికే నలుగురు పీడీలు మార్పు. . ఒకరైతే ఏకంగా ఒక్కరోజు పీడీ గా ఉన్నారు. అలా ఇంఛార్జిలు ఇలా తప్పుకుంటున్న ఇంఛార్జిలు కార్యాలయానికి వాస్తు దోషమా! మరి ఏదైనా కారణం ఉందా! అర్థం కాని ప్రశ్న. కొత్త జిల్లాలో పని వత్తిడి పెరిగిందా! లేక ఏమైనా ఉందా. ఇలాంటి ఎన్నో ప్రశ్నలకు లభించని సమాధానంఆ శాఖపై జిల్లా సర్వోన్నతాధికారి ఆగ్రహంతో ఉన్నారని సమాచారం. విజిలెన్స్... ఏసిబి నిఘా పెట్టిందని పలువురు అంటున్నారు. ఇందుకు కారణాలు లేకపోలేదు.. ఐసిడిఎస్ లో తాజాగా పదోన్నతుల ప్రక్రియ... సూపరవైజర్ల భర్తీలు జరిగాయిఈ రెండు అంశాలలో పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు ఉన్నాయని వినికిడి. రాత పరీక్ష కర్నూలులో జరిగితే విజువల్ పరీక్ష నంద్యాలలో జరిగింది.

# స్పందన కార్యక్రమంలో వచ్చిన 71 ఫిర్యాదులను విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం.

**- జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్.**






కర్నూలు మే 29 విభారె న్యూస్.స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ.జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ ఐపియస్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్పందన కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 71 ఫిర్యాదులు వచ్చాయి.వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని...1)నా ప్రమేయం లేకుండా వేలిముద్రలతో ఆధార్ ఏ ఈ పి ఎస్ ద్వారా నా ఖాతా నుండి తెలియని వ్యక్తులు నగదును డ్రా చేసుకున్నారని కర్నూలుకు చెందిన రిటైర్డ్ లెక్చరర్ కె. వెంకటరమణ ఫిర్యాదు చేశారు.2)బతుకు తెరువు కోసం మేము హైదరాబాద్ కు సిమెంట్ పనికి వెళితే మా పొలాలను మా తమ్ముడు అమ్మి వేశాడని దైవం దిన్నె గ్రామానికి చెందిన మునిస్వామి, బజారి ఫిర్యాదు చేశారు. 3)ఉద్యోగం చేయడం లేదని నా భర్త ఇబ్బందులకు గురి చేస్తున్నారని కర్నూలు కు చెందిన సుమలత ఫిర్యాదు చేశారు.4)నా పొలానికి రస్తా ఇప్పించి న్యాయం చేయాలని కంబదహాల్ గ్రామానికి చెందిన చిన్న మల్లయ్య ఫిర్యాదు చేశారు. 5)నా భర్త చనిపోయిన తర్వాత మామ ఇంటి నుండి బయటకు పంపించారని, భర్త ఆస్తి ఇవ్వడం లేదని కర్నూలుకు చెందిన జ్యోతి ఫిర్యాదు చేశారు.6)నా పొలాన్ని అమ్మనివ్వడం లేదు, విత్తనం వేయనివ్వడం లేదని న్యాయం చేయాలని పత్తికొండ కు చెందిన వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారు.స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ స్పందన కార్యక్రమంలో డిఎస్పీ యుగంధర్ బాబు,లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు పాల్గొన్నారు.

# కియా నాలెడ్జ్ ఎక్స్ లెన్స్ సెంటర్ ను ప్రారంభించిన ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్





డోన్,మే,29 ఆర్థిక, ప్రణాళిక, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి "కియా నాలెడ్జ్ ఎక్స్ లెన్స్ సెంటర్" ను లాంఛనంగా ప్రారంభించారు.యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించడమే లక్ష్యంగా డోన్ పట్టణంలోని ఐటీఐ కళాశాలలో రూ.2 కోట్లతో 'ఎక్స్ లెన్స్ సెంటర్'ను ఏర్పాటు చేసినట్లు మంత్రి బుగ్గన వెల్లడించారు. అత్యాధునిక సాంకేతిక సదుపాయాలతో ఏర్పాటైన ఈ సెంటర్ లో 10 కోర్సులలో వందలాది మంది యువతకు శిక్షణనందించే వీలుగా తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం కియా నాలెడ్జ్ ఎక్స్ లెన్స్ సెంటర్ భవనంలోని పైలాన్ ను సోమవారం ఆవిష్కరించారు.కొత్త భవనంలో ఏర్పాటు చేసిన ఆటోమొబైల్,మెకానికల్,వెల్డింగ్,కంప్యూటర్,ఎలక్ట్రికల్ , సివిల్ , సీఎన్ సీ , డైకిన్ ల్యాబ్ లను రిబ్బన్ కట్ చేసి ఆర్థిక మంత్రి సమక్షంలో అతిథులు శ్రీకారం చుట్టారు.ఏడాది గడువుతో 2 కోర్సులు, రెండేళ్ల వ్యవధితో 8 కోర్సుల్లో శిక్షణకు అనువుగా ఎక్స్ లెన్స్ సెంటర్ ని అందుబాటులోకి తెచ్చామన్నారు.ఇప్పటికే కియా నాలెడ్జ్ ఎక్స్ లెన్స్ సెంటర్ లో 484 మంది యువతీయువకులకు శిక్షణ ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. నేషనల్ కౌన్సిల్ ఫర్ వొకేషనల్ ట్రైనింగ్ (ఎన్ సీవీటీ) అనుబంధ కోర్సులకు ప్రాధాన్యతనిచ్చినట్లు తెలిపారు.ఎలక్ట్రిషియన్, వైర్ మెన్, ఫిట్టర్, టర్నర్, మెషినిస్ట్, ఎలక్ట్రానిక్ మెకానిక్, డీఎం సివిల్, మెకానికల్ మోటార్ వెహికిల్, మెకానిక్ డీజిల్, వెల్డర్ రంగాల్లో యువతకు ఉపాధి, శిక్షణనందించేలా ఎక్స్ లెన్స్ సెంటర్ పని చేస్తుందన్నారు. ఆర్థిక, నైపుణ్య శిక్షణ శాఖ మంత్రి సమక్షంలో ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసిన ఏపీఎస్ఎస్డీసీ ఎండీ వినోద్, ఉపాధి శిక్షణ శాఖ డైరెక్టర్ నవ్య, కియా చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కబ్ డాంగ్ లీ వేదికపై పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. యువతకు శిక్షణ నందించే దిశగా కియా పరిశ్రమతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒప్పందం చేసుకుందన్నారు. శిక్షణ తీసుకునే 300 మంది యువతకి హాస్టల్ వసతికి సంబంధించి రూ.5.5 కోట్లతో భవన నిర్మాణం చేపడుతున్నామని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు.ఐటీఐ, పాలిటెక్నిక్, నైపుణ్యాలకు ఏపీని చిరునామాగా మార్చే ప్రణాళికతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళుతోందని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తెలిపారు. 'స్కిల్ గ్యాప్'ను అధిగమించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కసరత్తు, ప్రణాళికతో ముందుకు వెళుతోందన్నారు. డోన్ నియోజకవర్గంలో వెటర్నరీ పాలిటెక్నిక్ కాలేజ్, ఐడీటీఆర్ (ఇంటిగ్రేటెడ్ డ్రైవింగ్ ట్రైనింగ్ రీసెర్చ్ సంస్థ), ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ మార్కెట్, మహిళలకు ప్రత్యేకంగా కళాశాల, హార్టికల్చర్ యూనిట్,బీసీ రెసిడెన్షియల్ స్కూల్ కం కాలేజ్ (బాలురకు), పాలిటెక్నిక్ కాలేజ్, వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు వంటి ఎన్నో మౌలిక సదుపాయాల ఏర్పాటుతో అభివృద్ధికి సాక్ష్యంగా డోన్ నిలిచిందని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు. నైపుణ్య విద్య వల్లే వెనకబాటును అధిగమించడం సాధ్యమన్నారు.రాయలసీమ వెనకబడిన ప్రాంతం..అందుకే సీమ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.నైపుణ్యం లేని విద్యనభ్యసించే వారు ఏటికేడు ఎక్కువగా ఉండడం వలనే నిరుద్యోగం పెరుగుతుందన్నారు. ఆలోచనకు, ఆచరణకు మధ్య అంతరం లేకుండా చేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ధ్యేయమన్నారు.షెపర్డ్ ట్రైనింగ్ సెంటర్ ఉన్న ఏకైక ప్రాంతం డోన్ నియోజకవర్గమని మంత్రి తెలిపారు.కియా నాలెడ్జ్ ఎక్స్ లెన్స్ సెంటర్ ఏర్పాటు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి బుగ్గన కృతజ్ఞతాభినందనలు తెలిపారు.ఆర్థిక మంత్రి ప్రత్యేక చొరవతో డోన్ నియోజకవర్గం రాష్ట్రంలోనే ఎక్కడా లేని అభివృద్ధికి నోచుకుంటోందని రాష్ట్ర మీట్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీరాములు తెలిపారు. ఎప్పుడూ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో తరతరాలకు ఉపయోగపడే మౌలిక సదుపాయాలను మంత్రి బుగ్గన ఏర్పాటు చేశారన్నారు. డోన్ నియోజకవర్గం మంత్రి బుగ్గన వంటి చదువుకున్న వ్యక్తిని ఎమ్మెల్యేగా ఎన్నుకుని అదృష్టం చేసుకుందని డోన్ ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గతంలో డోన్ లో ఎమ్మెల్యేగా ఉన్న నాయకులంతా వ్యక్తిగత స్వార్థంతో నాకేం వస్తుందని పని చేశారని, కానీ, మంత్రి బుగ్గన ప్రజలకేం చేయగలననే తపనతో ఎన్నో ప్రకటించని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు.సూక్ష్మమైన విషయాలను సైతం లోతుగా పరిశీలించి, పరిశోధించే వ్యక్తిగా ఆర్థిక మంత్రి బుగ్గన ప్రత్యేకంగా నిలుస్తున్నారని నంద్యాల జిల్లా కలెక్టర్ మనజిర్ జిలానీ తెలిపారు. ఇలాంటి యువతకు ఉపయోగపడే మరిన్న ఎక్స్ లెన్స్ సెంటర్లు జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. ఉపాధి, శిక్షణ దిశగా మంత్రి బుగ్గన ఆలోచనలు దార్శనికంగా ఉంటాయని ఉపాధి, శిక్షణ శాఖ డైరెక్టర్ నవ్య పేర్కొన్నారు. దార్శనిక ఆలోచనలున్న నైపుణ్య శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ నాయకత్వంలో మరిన్ని నైపుణ్య,శిక్షణకార్యక్రమాలకు శ్రీకారం చుడతామని ఏపీఎస్ఎస్డీసీ ఎండీ వినోద్ కుమార్ అన్నారు. యువతకు అవసరమయ్యే అప్రెంటిషిప్, ఇంటర్న్ షిప్ కార్యక్రమాలు మరిన్ని అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీరాములు, డోన్ ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి, డోన్ మున్సిపల్ ఛైర్మన్ రాజేష్,నంద్యాల జిల్లా కలెక్టర్ మనజిర్ జిలానీ సమూన్,ఏపీఎస్ఎస్డీసీ ఎండీ వినోద్ కుమార్, ఏపీ సీడ్యాప్ సీఈవో శ్రీనివాసులు, ఉపాధి, శిక్షణ డైరెక్టర్ నవ్య, డోన్ ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ బద్రీనాథ్, ఎంఆర్ఓ విద్యాసాగర్ కియా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ తై జిన్ పార్క్, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కబ్ డాంగ్ లీ, లీగల్ కార్పొరేట్ ఎఫైర్స్ హెడ్ యోంగీ మ, ప్రిన్సిపల్ అడ్వైజర్ సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీ దుర్మార్గాన్ని నిరసిస్తూ భారీ బైక్ ర్యాలీ.

**- నిర్వహించిన ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి.**





ఎమ్మిగనూరు మే 29 విభారె న్యూస్.టీడీపీ దుర్మార్గాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా బైక్ ర్యాలీలు నిర్వహించాలని వైఎస్సార్సీపీ పిలుపునిచ్చింది. ఈ మేరకు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమావారం నాడు స్థానిక మండల ఆఫీసు నుండి షరఫ్ బజార్, శ్రీనివాస్ టాకిస్, వైఎస్సార్ సర్కిల్, అన్నమయ్య సర్కిల్ మీదుగా శివ సర్కిల్ మీదుగా సోమప్ప సర్కిల్ వరకు వైసీపీ శ్రేణులతో ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎర్రకోట జగనన్న మాట్లాడుతూ పేదలకు అమరావతిలో ఇచ్చిన భూములను స్మశానలతో పోల్చడం చంద్రబాబు కి సబబు కాదన్నారు.రాబోయే కాలంలో చంద్రబాబు కి రాష్ట్ర ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెపుతారు అని హెచ్చరించారు. రాష్ట్రము నుండి తరిమికొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. జగనన్న మా సొంత ఇంటి కల మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. తెలుగుదేశం నాయకులకు తగిన రీతిలో బుద్ధి చెపుతామన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు,కౌన్సిలర్లు,ఇన్ ఛార్జ్ లు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అన్నదానం



నంద్యాల మా ప్రతినిధి మే 29 విభారె న్యూస్ :-. నంద్యాల జిల్లా కేంద్రంలో సోమవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో స్పందన అర్జీదారులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి ప్రారంభించారు . ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ జిల్లా కలెక్టర్ గారి సూచన మేరకు ప్రతి సోమవారము స్పందన అర్జీదారులకు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే అందులో భాగంగా ఈ వారము ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ సుధాకర్, జిఎం బీయిడీ కళాశాల అమీరుద్దీన్ గార్ల సహకారంతో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి నిశాంతి అర్జీదారులకు ఆహారం పంపిణీ చేసి ప్రారంభించారని రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సీనియర్ సబ్యులు ఉస్మాన్ బాష. గ్రాండ్ వాటర్ డిపార్ట్మెంట్ జిల్లా అధికారి రఘురాం , ఇండస్ట్రీస్ జిల్లా అధికారి శ్రీనివాస్ యాదవ్ ,జడ్పీ సీఈఓ సుబ్బారెడ్డి , డీ పీఓ రాజునాయక్, ప్యాట్రన్ చేతన్ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు

## కియా నాలెడ్జ్ ఎక్స్ లెంట్ సెంటర్ ఆవిష్కరణ

నంద్యాల మా ప్రతినిధి మే 29 విభారె న్యూస్ :-. సోమవారం డోన్ పట్టణంలోని ఐటీఐ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటైన "కియా నాలెడ్జ్ ఎక్స్ లెన్స్ సెంటర్" ను, రెండు కోట్లతో అత్యాధునిక సాంకేతిక సదుపాయాలతో ఏర్పాటైన సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ లో ల్యాబ్ లను ఆవిష్కరించిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి వర్యులు శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గారు. అనంతరం కియా నాలెడ్జ్ ఎక్స్ లెన్స్ సెంటర్ భవనంలోని పైలాన్ ఆవిష్కరణ, కొత్త భవనంలో ఏర్పాటు చేసిన ఆటోమొబైల్, మెకానికల్, వెల్డింగ్, కంప్యూటర్, ఎలక్ట్రికల్, సివిల్, సీఎన్ సీ, డైకిన్ ల్యాబ్ లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఆర్థిక శాఖ మంత్రి.ఈ కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ మనజిర్ జిలానీ సమూన్ తో పాటు ఏపీఎస్ఎస్డీసీ ఎండీ వినోద్, ఉపాధి శిక్షణ శాఖ డైరెక్టర్ నవ్య, కియా చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కబ్ డాంగ్ లీ, రాష్ట్ర మీట్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీరాములు, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ , డోన్ ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్లు కొట్రికే హరికిషన్ , జాకీర్ , జడ్పీటిసి రాజకుమార్ , నంద్యాల జిల్లా బీసీ అధ్యక్షుడు పోస్ట్ ప్రసాద్ , నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ దినేష్ గౌడ్ గారు, పట్టణ యూత్ అధ్యక్షుడు రాజవర్ధన్ , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లంపల్లి రామచంద్రుడు , ఏపీఎస్ఎస్డీసీ ఎండీ వినోద్ కుమార్, ఉపాధి, శిక్షణ డైరెక్టర్ నవ్య, డోన్ ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ బద్రీనాథ్, తహసీల్దార్ విద్యాసాగర్, కియా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ తైజిన్ తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190